RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in



### హైదరాబాద్‌లో కలకలం రేపిన కిడ్నాప్

హైదరాబాద్: నగరంలోని గుడిమల్కాపూర్ పూల మార్కెట్లో పూల వ్యాపారం చేస్తున్న యువకుడిని కిడ్నాప్ కలకలం సృష్టించింది. సంఘటన ఈ నెల 15వ తేదీన చోటుచేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందిజ. రాజును ముగ్గురు వ్యక్తులు ఈ నెల 15వ తేదీన కిడ్నాప్ చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గుడిమల్కాపూర్ మార్కెట్‌లో పూల వ్యాపారం చేసే రాజు ఏపీలోని కడప జిల్లాకు చెందిన వెంకటరెడ్డి అనే పూల వ్యాపారి దగ్గర రూ. 1,50,000 పువ్వులను కొనుగోలు చేశాడు. పువ్వుల డబ్బులు రాజు దరు వ్యాపారికి ఇవ్వలేదు. తన దగ్గర డబ్బులు లేవని ఆ తర్వాత ఇస్తానని చెప్పాడు. గత కొద్దిరోజులుగా రాజుని డబ్బులు ఇవ్వాలని వెంకటరెడ్డి ఒత్తిడి చేస్తున్నాడు.

## బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశంలో...

# ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ ఫిబ్రవరి, 17:** లోక్‌సభ ఎన్నికల్లో 370 సీట్లు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ పీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో కార్యకర్తలకు పిలుపునిచ్చారు ప్రధాని నరేంద్ర మోదీ. తెలంగాణలో ఓడి గెలిచామని, వచ్చే ఎన్నికల్లో తప్పకుండా బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయి. రెండు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. పదేళ్ల ప్రగతిపై ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు ప్రధాని మోదీ. ఈ సమావేశంలో మోదీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించబోతున్నారు. అంతేకాకుండా బీజేపీ ఎన్నికల ప్రచారసారథిగా మోదీ ఎన్నికయ్యారు. బీజేపీ అధ్యక్షుడు నడ్డా




పదవీకాలం పొడిగింపుపై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. ఢిల్లీలో జరుగుతున్న బీజేపీ జాతీయ సమావేశాల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో 370 సీట్లు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. ప్రతి బూత్‌లో బీజేపీకి 370 ఓట్లు వచ్చేలా కృషి చేయాలన్నారు మోదీ.

వచ్చే ఎన్నికల్లో బీజేపీ తరపున చూడాల్సింది వ్యక్తుల ముఖాలు కాదని, పార్టీ గుర్తు కమలం పూవ్వు అని మోదీ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు వచ్చే వంద రోజులు పార్టీ శ్రేణులు శ్రమించాలని పిలుపునిచ్చారు. 370ని కేవలం సంఖ్యగా చూడొద్దని అది పార్టీ వ్యవస్థాపకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీకి నివాళి అని మోదీ గుర్తు చేశారు. 100 రోజుల ప్రజా సంబంధాల ప్రచారం నిర్వహించాలి. గత 10 ఏళ్లలో బీజేపీ చేసిన పనులను కూడా ప్రచారం చేయాలన్నారు. ఇక, ఫిబ్రవరి 25 నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టాలని ఈ సమావేశంలో బీజేపీ నిర్ణయించింది. ప్రధాని మోదీ హామీపై దేశానికి నమ్మకం ఉందన్నారు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా. ఇప్పటికే 17 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఉంది. రాజస్థాన్ ఛత్తీస్‌గఢ్‌లో గెలిచాం. ఈసారి బెంగాల్, తెలంగాణ లోనూ గెలుస్తామన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బీజేపీ ఓడి గెలిచిందని ఆ పార్టీ 2018 ఎన్నికల్లో 7 శాతంగా ఉన్న బీజేపీ ఓట్లు మొన్నటి ఎన్నికల్లో 14 శాతానికి పెరిగాయని జాతీయ సమావేశాల్లో ప్రకటించారు. అంతే కాదు గతంలో ఒక్క ఎమ్మెల్యే ఉంటే ఇప్పుడు తెలంగాణ అసెంబ్లీలో ఎనిమిది బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్నారని గుర్తు చేశారు.

# మళ్ళీ బీజేపీదే అధికారం: జె పి నడ్డా



న్యూఢిల్లీ : ప్రపంచంలోనే బీజేపీ అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. 2024 లోక్‌సభ ఎన్నికల అజెండాను నిర్దేశించేందుకు భారతీయ జనతా పార్టీ రెండు రోజుల జాతీయ సదస్సును ఢిల్లీలో నేడు ప్రారంభమైంది.. ఈ సందర్భంగా నడ్డా ప్రసంగించారు.ప్రధాని మోడీ నాయకత్వంలో బీజేపీ పార్టీ దేశ వ్యాప్తంగా దూసుకెళ్తోందని చెప్పుకొచ్చారు. 12 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక దేశంలో సుస్థిర ప్రభుత్వం వచ్చిందని తెలిపారు. 2014కు ముందు కేవలం 5 రాష్ట్రాల్లోనే కాషాయ పార్టీ ప్రభుత్వాలు ఉండేవని.. ఇప్పుడు పన్నెండు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడ్డాయని చెప్పుకొచ్చారు. ఈరోజు బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని కొనియాడారు. 2014 తర్వాత 17 రాష్ట్రాల్లో స్వచ్ఛమైన ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయని.. 12 రాష్ట్రాల్లో అయితే సొంతంగా బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయని నడ్డా అన్నారు ముప్పై ఏళ్ల తర్వాత 2014లో దేశంలో సంపూర్ణ మెజారిటీతో ప్రభుత్వం ఏర్పడిందన్నారు.

2024లో మళ్లీ ప్రధాని మోడీ నాయకత్వంలో మూడోసారి అధికారంలోకి రాబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. రామమందిర ప్రారంభోత్సవానికి ప్రతిపక్షాలు రాకపోవడాన్ని నడ్డా తప్పుపట్టారు. ఈ సమావేశంలో ప్రధాని మోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, ఇతర బీజేపీ నేతలు పాల్గొన్నారు..



### రాజ్యసభ టికెట్ కావాలన్న కమల్‌నాథ్..

## తిరస్కరించిన కాంగ్రెస్..!

న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు వార్తలు షికారు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ అనుహ్య పరిణామానికి కారణం.. రాజ్యసభ టికెట్ కారణమని తెలుస్తోంది. తనను రాజ్యసభకు నామినేట్ చేయాలని కమల్ నాథ్ కాంగ్రెస్ పార్టీని కోరగా, ఆ ప్రతిపాదనను పార్టీ అగ్రనాయకత్వం సున్నితంగా తిరస్కరించినట్లు ఆయన మద్దతుదారులు చెబుతున్నారు. రాజ్యసభ టికెట్ ఇవ్వకపోవడంతోనే కమల్ నాథ్ కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కమల్ నాథ్‌తో పాటు ఆయన కుమారుడు నకుల్‌నాథ్ కూడా కమలం గూటికి చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశంపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాలేదు. కానీ ఆ రాష్ట్ర బీజేపీ ప్రతినిధి చేసిన ఓ పోస్టు ఇప్పుడు సంచలనంగా మారింది. గతంలో కమల్‌నాథ్‌కు మీడియా అడ్వైజర్‌గా చేసిన నరేంద్ర సలూజా.. ఎక్స్ అకౌంట్‌లో కమల్‌నాథ్, నకుల్‌నాథ్ ఫోటోను పోస్టు చేశాడు. దానికి జై శ్రీరామ్ అని క్యాప్షన్ ఇచ్చాడు. మరో వైపు నకుల్‌నాథ్ తన ట్విట్టర్ ఖాతా ప్రొఫైల్ నుంచి కాంగ్రెస్ పదాన్ని తీసేశారు. ప్రస్తుతం ఆయన చింద్వారా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు.

## మేడిగడ్డ పాపాలకు...

# మామా అల్లుళ్లు కారణం కాదా?

**హైదరాబాద్ ఫిబ్రవరి, 17 :** మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు నిర్మించాలని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు పుర్రెలో పురుగు పుట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చురకలంటించారు. నీటిపారుదల రంగం శ్వేతపత్రంపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా రేవంత్ ప్రసంగించారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ కు ఏ దేవుడు కలలోకి వచ్చి చెప్పారో తెలియదని, ఆయనే ఇంజనీర్లకు సలహా ఇచ్చారని, తుమ్మిడిహెట్టి దగ్గరే ప్రాజెక్టు నిర్మించాలని వారు నియమించిన ఇంజనీర్ల కమిటీ స్పష్టం చేసిందని, మేడిగడ్డ వద్ద నిర్మిస్తే నిరూపయోగమని ఐదుగురు ఇంజనీర్ల కమిటీ తేల్చేసిందన్నారు. ఈ నివేదికను తొక్కిపెట్టి మామా అల్లుళ్ల ప్రాజెక్టు నిర్మించారని దుయ్యబట్టారు.



ఇదే విషయాన్ని తొమ్మిదేళ్ల క్రితం మేడిగడ్డ మేడిపండేనా అని పత్రిక సాక్షి పత్రికలో రాశారని, తెలంగాణ ఖాజానాను కొల్లగొట్టేందుకు ఇంత దుర్మార్గానికి తెగపడుతారా? అని పశ్నించారు. కెసిఆర్, హరీష్ కలిసి రాష్ట్రానికి ఎంత ద్రోహం చేశారో వాళ్ల తెలుసుకోవాలని, కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని కాదు... కాళేశ్వరం తెలంగాణకు ఒక కళంకంగా మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు. క్షమాపణలు చెప్పాల్సింది పోయి.. నిస్సిగ్గుగా సభలో నిలబడి మమ్మల్ని ప్రశ్నిస్తారా? అని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రాజెక్టులు పగిలి పోతుంటే క్షమాపణలు చెప్పకుండా.. ఇంకా వాదిస్తారా? అని, హరీష్ రావును తాను నిలదిస్తున్నా.. ఈ దుర్మార్గాలకు కారణం మీరు కాదా? ముక్కుసూటిగా రేవంత్ రెడ్డి అడిగారు. ఈ పాపాలకు మామా అల్లుళ్లు కారణం కాదా?, ఇలాంటి పరిస్థితుల్లో మొండి వాదనలు... తొండి వాదనలు వద్దు హరీష్ రావు అని సూచించారు. మీరు నియమించిన అధికారుల నివేదికనే మీరు తప్పు పడతారా? అని ధుయ్యబట్టారు. చేవెళ్లలో ప్రాజెక్టు ఆపితే ఆనాడు ధర్నా చేసిన మా అక్క ఇప్పుడు వారి పక్కనే ఉందని, ఆనాడు దీక్షలు, ధర్నాలు చేసిన సబితక్క.. ఈనాడు హరీష్ రావుని సమర్ధిస్తున్నారా? అని ప్రశ్నించారు. జరిగిన తప్పులకు హరీష్ క్షమాపణ చెప్పి, సిట్టింగ్ జడ్జి విచారణకు వచ్చినపుడు ఎవరి ఒత్తిడితో ఇలా చేశారో కన్ఫెక్షన్ స్టేట్ మెంట్ ఇచ్చి ఒప్పుకోవాలని, కానీ చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నా రని, జరిగిన తప్పులకు క్షమాపణలు చెప్పి సహకరిస్తే హరీష్ కు గౌరవం ఉండేదని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మాట్లాడితే గతంలో గతంలో అని మాట్లాడుతున్నారని, ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన విషయాలను బిఆర్ఎస్ వాళ్లకు గుర్తు చేస్తున్నామని, ప్రాణహిత చేవెళ్లకు అడ్డంకులను తొలగించేందుకు మహారాష్ట్ర సిఎంతో ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ఎపి సిఎం చర్చించారని తెలియజేశారు.

## మేడారం వచ్చే భక్తుల కోసం...

# సౌకర్యాలు ఏర్పాటు చేశాం

**హైదరాబాద్ ఫిబ్రవరి, 17 :** మేడారం అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం తగిన ఏర్పాట్లు చేసినట్లు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం మేడారంలో తాత్కాలిక బస్ స్టేషన్‌ను ప్రారంభించారు. 55 ఎకరాల్లో బెస్ క్యాంప్‌తో కూడిన బస్ స్టాండ్ ను ఏర్పాటు చేసినట్లు ఒకేసారి 30 వేల మంది క్యూ లైన్లో ఉండేలా బేస్ క్యాంప్ సిద్ధం చేసినట్లు వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ , పొంగులేటి సుధాకర్ ప్రారంభానికి రాలేక పోయారని తెలిపారు.


గతంతో పోలిస్తే 20 ఎకరాలను ఎక్కువగా బస్ స్టాండ్‌ను విస్తరించామని పేర్కొన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశామని, రెండు సంవత్సరాల కొకసారి సమ్మక్క, సారక్క వన దేవతలు బయటకు వస్తారన్నారు. డబ్బులతో



సంబంధం లేకుండా ప్రజలు వచ్చే పండుగ వేడారం జాతరనని అన్నారు. వందల కిలోమీటర్ల బంగారాన్ని నెత్తిన పెట్టుకొని వస్తారని, మేడారం కు వచ్చే దారిలో పార్కింగ్, తాత్కాలిక బస్ స్టాండ్లను ఏర్పాటు చేశామన్నారు. మేడారం జాతర విజయవంతంలో ఆర్టీసీ కృషి ఎంతో ఉంటుందని, భక్తులు స్వీయనియంత్రణతో దర్శనం చేసుకోవాలని కోరారు.

## వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభం : చంద్రబాబు

అమరావతి : ఏపీలో వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమైందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. మరో 52 రోజుల తర్వాత టీడీపీ, జనసేన ప్రభుత్వం వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అభ్యర్థులు దొరక్క సందిగ్ధంలో పడ్డారని పేర్కొన్నారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు నిర్వహించిన ‘ రా కదలి .. రా’ బహిరంగ సభలో బాబు మాట్లాడారు. రాజకీయాలను కలుషితం చేసి వ్యక్తి జగన్ చిల్లర రాజకీయాలు మానుకుని గౌరవంగా రాజకీయాలు చేయడం నేర్చుకో సూచించారు. ఆర్టీసీ బస్సు ల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సంపద సృష్టించి ఏపీ ప్రజలకు బంగారు భవిష్యత్‌ను అందిస్తానని అన్నారు. జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి నియమకాలను



చేపడుతామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించేంతవరకు మూడువేల రూపాయలు అందిస్తానని అన్నారు. నాకు విజన్, జగన్‌కు జైలుకు( ప్రిజనరీ) పోవడం తెలుసని వ్యంగ్యంగా వ్యాఖ్యనించారు. రాజకీయ రౌడీలకు ఖబద్దారంటూ హెచ్చరించారు. వాలంటీర్ల వ్యక్తులకు వ్యతిరేకం కాదు. ప్రజలకు సేవ చేస్తే అభినందిస్తా .కాని జగన్‌కు సేవలందిస్తే సహించబోమని అన్నారు.

## సంపాదకీయం

# సోరెన్‌కో న్యాయం, జగన్‌కో న్యాయమా...?

చట్టం ముందు అందరూ సమానమే. కానీ చట్టం కొందరికి చుట్టంగా మారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తోంది. జగన్‌రెడ్డి కేసులతో పోలిస్తే హేమంత్ సోరెన్ కేసులు చాలా చిన్నవి. ఆ కేసుల్లో సరైన ఆధారాలు కూడా లేవు. జగన్ రెడ్డి కేసుల్లో చాలా ఆధారాలు ఉన్నాయి. భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో నిందితుడు కావడంతో సోరెన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసింది. హేమంత్ సోరెన్‌కు ఒక న్యాయం, జగన్‌రెడ్డికి ఒక న్యాయమా? ఎంతటివారైనా అవినీతికి పాల్పడినప్పుడు అరెస్ట్ చేసి తీరాల్సిందే. సోరెన్‌పై కేవలం ఎనిమిది ఎకరాలు కబ్జా చేశారనే ఆరోపణలున్నాయి. జగన్‌రెడ్డి వేలాది ఎకరాలు దోచుకున్నారు. ఇద్దరికీ పోలిక ఎక్కడ? కానీ జగన్‌రెడ్డిని మాత్రం సీబీఐ, కేంద్ర ప్రభుత్వం వెనకేసుకొస్తున్నాయి. న్యాయస్థానాల్లో జరుగుతున్న జాప్యాన్ని చూసి న్యాయనిపుణులు ఆశ్చర్యపోతున్నారు. అవినీతిపరులు ఎంతటి శక్తివంతులైనప్పటికీ సీబీఐ అధికారులు ఏ మాత్రం ఆలోచించకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్రమోదీ గత ఏడాది సీబీఐ డైమండ్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా ఉద్బోధించారు. కానీ ఆచరణ మాత్రం అందుకు భిన్నంగా ఉంది. సీబీఐ కేసుల్లో విచారణ జరుగుతున్న తీరు ఆ సంస్థపై ప్రజల్లో అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీష్ సిసోడియా, మనీలాండరింగ్ కేసుల్లో సోరెన్‌లపై ఈడీ, సీబీఐ చాలా వేగంగా స్పందించి వెంటనే అరెస్ట్ చేసి విచారణ చేపట్టాయి. వైఎస్ 2004లో ముఖ్యమంత్రి కాకముందు జగన్ రెడ్డి ప్రకటించిన ఆస్తులు రూ. 2.12 కోట్లు. 2009 నాటి ఎన్నికల అఫిడవిట్‌లో అవి రూ. 77.40 కోట్లకు చేరాయి. ఐదేళ్లలో ఇన్ని ఆస్తులు ఏ విధంగా పెరిగాయి? అక్రమాస్తుల కేసుల్లో సీబీఐ 11, ఈడీ 6 ఛార్జిషీట్లు దాఖలు చేసింది. రూ. 43వేల కోట్లు అవినీతి జరిగిందని సీబీఐ నిర్ధారించింది. ఇందుకు సంబంధించిన అన్ని ఆధారాలు సేకరించింది. 2012లో జగన్‌రెడ్డిని ఏ-1గా, విజయసాయిరెడ్డిని ఏ-2గా సీబీఐ తొలి ఛార్జిషీట్ దాఖలు చేసింది. వీటి ఆధారంగా 2016లో ఈడీ కూడా ఛార్జిషీట్ దాఖలు చేసింది. న్యాయస్థానాలు, సీబీఐ సైతం ఇంత తక్కువ వ్యవధిలో ఇన్నివేల కోట్లు ఎలా సంపాదించారని ఆశ్చర్యం వ్యక్తం చేశాయి. ఇంతటి తీవ్రమైన ఆర్థిక నేరాల్లో ఆధారాలు ఉన్నా, దశాబ్ద కాలం దాటినా న్యాయస్థానాల్లో ఎందుకు విచారణకు నోచుకోవడం లేదు? దేశంలో ఎవరికీ లేనివిధంగా ఆయనకు మాత్రమే ఎందుకీ ఈ వెసులుబాటు కల్పించారు? గతంలో ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా జగన్‌రెడ్డి కోర్టుకు హాజరయ్యేవారు. దానికి కూడా మినహాయింపు వచ్చింది. దేశంలోనే అతిపెద్ద అవినీతి కేసులను వాయిదాలపై వాయిదా వేస్తూ సాగదీస్తున్నారు. కోర్టు ఆదేశాలను సైతం ధిక్కరిస్తూ సాకులు చెబుతూ తప్పించుకు తిరుగుతున్నా సీబీఐ, న్యాయస్థానాలు చోద్యం చూస్తున్నాయి. ప్రజాప్రతినిధుల కేసులో దర్యాప్తు జరుగుతున్న తీరును సుప్రీంకోర్టు గత ఏడాది తప్పుబట్టింది. ఆ కేసులను సత్వరమే విచారణ చేపట్టాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను జారీచేసి రెండేళ్లు దాటింది. కానీ ఇంతవరకు విచారణ చేపట్టలేదు. జగన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రసన్నం చేసుకుంటూ తప్పించుకు తిరుగుతున్నాడనే అనుమానాలు బలంగా ప్రజల్లో వినిపిస్తున్నాయి. నిర్మలా సీతారామన్ కూడా నరేంద్రమోదీకి జగన్‌రెడ్డి అంటే పుత్ర వాత్సల్యం ఉందని చెప్పడం ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. సోరెన్ జార?ండ్‌కు ముఖ్యమంత్రి. జగన్ ఏపీకి ముఖ్యమంత్రి. సోరెన్‌కు లేని వెసులుబాట్లు ఇంత పెద్ద ఆర్థిక నేరస్థుడికి ఎందుకు ఇస్తున్నారు? ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఏడాదికి పైగా జైలులోనే మగ్గుతున్నారు. జగన్‌రెడ్డి కనీసం కోర్టుకు కూడా హాజరుకావడం లేదు. ఆనాటి బీహార్ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్, హర్యానా ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా, ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత, జార?ండ్ ముఖ్యమంత్రి మధుకోడా, యడ్యూరప్పలను అరెస్ట్ చేశారు. వారికి లేని మినహాయింపులు జగన్‌రెడ్డికి ఎందుకు? 10 ఏళ్లకు పైగా బెయిల్‌పై ఉండి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చరిత్రకెక్కారు. ఇంతటి ఘనకీర్తి ఉన్న వ్యక్తి కేసులు 3041 సార్లు వాయిదాపడటం ఏమిటని న్యాయనిపుణులు విస్తుపోతున్నారు. ఈడీ, సీబీఐ జగన్ వైపు కన్నెత్తి చూడటానికి కూడా భయపడుతున్నాయి. సోరెన్ అవినీతి కనిపించినప్పుడు... జగన్ అవినీతి, అక్రమాలు ఎందుకు కనిపించడంలేదో సీబీఐ, ఈడీ సమాధానం చెప్పాలి. రాజకీయ, ఆర్థిక నేరస్థుల కబంధహస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. కేసుల విచారణలో జాప్యం లేకుండా నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరపాలి. ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా తమ స్వయంప్రతిపత్తిని నిలుపుకోవాలి. విచారణలో జాప్యం జరిగితే కేసులు నీరుగారే ప్రమాదం ఉంది. సాక్ష్యాలు తారుమారవుతాయి. తన అధికారాన్ని, సంపదను అడ్డుపెట్టుకుని ఇప్పుడు తప్పించుకున్నా, రేపు ప్రజాకోర్టులో దోషిగా నిలబెట్టి శిక్షించడానికి ప్రజలు సిద్ధమవుతున్నారు.

# నిత్యం ప్రజలతోనేనన్న మాజీ మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి

## - ఘనంగా మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు
## - రక్తదానం చేసిన మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి






**శామీర్ పేట (గరుడ వార్త) :** నిత్యం ప్రజలతోనే తాను ఉంటానని, అదేవిధంగా తన పుట్టినరోజుని స్వచ్ఛందంగా ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు సుధీర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘట్కేసర్ మండలం పర్వతాపూర్ లో అయాన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం ఆయన నివాసంలో అలియబద్ గ్రామ మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సీనియర్ నాయకులు కమటం కృష్ణారెడ్డి తో పాటు ఇతర నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, వైయస్ గౌడ్, మూడుచింతలపల్లి మండల వైస్ ఎంపిపి ఎంపిపి మంద.శ్రీనివాస్ రెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, మజీద్ పూర్ గ్రామ ఎంపిటిసి సభ్యుడు సరసం అశోక్ రెడ్డి,మజీద్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఏళ్ల. మల్లేష్ ముదిరాజ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు అబ్బగోని భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నేమూరి విష్ణువర్ధన్ గౌడ్, టి. భిక్షపతి, అబ్బగౌని ఎట్టయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**శామీర్ పేట, (గరుడ వార్త) :** మాజీ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఉమ్మడి షామీర్పేట మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలానికి చెందిన వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు పెద్ద ఎత్తున సుధీర్ రెడ్డి నివాసానికి తరలివెల్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని,ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, వైయస్ గౌడ్, కిషోర్ యాదవ్, వి. లక్ష్మారెడ్డి, సాయిబాబు, నర్సింలు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఎ. లక్ష్మారెడ్డి, నరసింహ, శ్రీనివాస్ ముదిరాజ్, ఓం ప్రకాష్, బిక్షపతి, ఇందిరా, సునీత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకారం కూడా తోడుపాటునందిస్తాయి



**శామీర్ పేట, (గరుడ వార్త) :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తోడ్పాటు అందించగలిగితే ప్రభుత్వ విద్యార్థులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వీలవుతుందని ఎంఈఓ వసంతకుమారి అన్నారు. శనివారం శామీర్ పేట మండలం తూముకుంట ప్రాథమిక పాఠశాల లో సిమర్ ఫౌండేషన్ ప్రతినిధి హర్ జిత్ సింగ్, అమర్ ట్రావెల్స్ (ఇండియా) సౌజన్యంతో విద్యార్థులకు స్కూల్ షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి తోడ్పాటు అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు విద్యానిభ్యసిస్తారని, పాఠశాల అభివృద్ధితోపాటు విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణశ్రీ, ఉపాధ్యాయులు నిర్మల, అరుణ, వాణి, మంజుల, సుశీల, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ నాయకులు




**శామీర్ పేట, (గరుడ వార్త) :** మండల కేంద్రం శామీర్ పేట లో ని వైఎస్సార్ చౌరస్తా వద్ద కేసీఆర్ పుట్టిన రోజు పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కెసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు సుదర్శన్, నాయకులు అఫ్జల్ ఖాన్, రమేష్ యాదవ్, వంగ వెంకట్ రెడ్డి, ఎండి ఫారూఖ్, సత్యనారాయణ, వజ్జల మురళి, నవీన్ ముధిరాజ్, దూడల శ్రీకాంత్ గౌడ్, బోయిని రవిందర్, ఉప్పలయ్య , దేశం శ్రీకాంత్ గౌడ్, ఉమ్మర్ ,మేడి భాస్కర్, పవన్ ముధిరాజ్, గొలుసుల విష్ణు, బత్తిని చందర్ గౌడ్, తాడెం కుమార్, యాదగిరి , మహ్మద్ ఇలియాస్, మల్లేష్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

**అలియాబాదులో....** అలాగే మండలంలోని అలియాబాద్ లో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తాళ్ల జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లె శ్రీనివాస్, తెలంగాణ ఉపేందర్, చారి, ఎండి ఇమ్రాన్, ఎండి గౌస్ పాషా, పల్లె సందీప్, శ్రీకాంత్ గౌడ్, రవి, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కరెంట్ పొందాలంటే ఇవి తప్పనిసరి..


## కీలక ప్రకటన.!



హైదరాబాద్: గృహజ్యోతి లబ్ధిదారులు తప్పనిసరిగా ఆధార్ ధ్రువీకరణ చేయించుకోవాలని తెలంగాణ విద్యుత్ శాఖ తేల్చి చెప్పింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. బయోమెట్రిక్ విధానంలో ఈ వ్యాలిడేషన్ పూర్తి చేస్తేనే ఉచిత కరెంట్ పథకంలో పేర్లు నమోదవుతాయని తెలిపింది. ఆధార్ వేరిఫికేషన్ ప్రాసెస్‌లో డిస్కంలు చేపట్టాలని విద్యుత్ శాఖ తన ప్రకటనలో ఆదేశించింది. లబ్ధిదారులు తమ పేర్లు నమోదు చేసుకునేందుకు ఇంటి కరెంట్ కనెక్షన్ ఎవరి పేరు మీద ఉందో వారి ఆధార్‌ను సిబ్బందికి తెలపాలి. ఎవరికైనా ఆధార్ లేకపోతే వెంటనే తీసుకుని.. ఆ తక్షణం దరఖాస్తు చేసుకుని, ఆ ప్రూఫ్ చూపించాలి. అయితే ఆధార్ జారీ అయ్యేవరకూ ఇతర గుర్తింపు కార్డులను వినియోగించవచ్చు. బ్యాంకు, పోస్టాఫీసు పాస్‌బుక్‌లో ఖాతాదారుడి ఫొటోతో ఉన్న జిరాక్స్, పాన్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, ఉపాధి హామీ పథకం గుర్తింపు కార్డు, కిసాన్ పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు, ఎవరైనా గెజిటెడ్ అధికారి, ఎమ్మార్వో ఇచ్చిన ధ్రువీకరణ పత్రం వంటి వాటిల్లో ఏదైనా విద్యుత్ సిబ్బందికి చూపి పేర్లు నమోదు చేసుకోవాలి. బయోమెట్రిక్ వ్యాలిడేషన్ లో భాగంగా వేలిముద్ర లేకుంటే కనురెప్పలను స్కాన్ చేయాలని విద్యుత్ శాఖ తన ఆదేశాల్లో తెలిపింది. డిస్కంలే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సూచించింది. పరికరాలు పనిచేయకపోతే ఆధార్ నంబర్‌ను నమోదు చేయగానే దాని యజమాని సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీ ద్వారా ధ్రువీకరించాలని చెప్పింది. అది కాకపోతే, ఆధార్ కార్డుపై ఉండే క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవాలని మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ పథకం అమలు కోసం ఎప్పటికప్పుడు జారీ చేసే ఉత్తర్వుల్లోని నిబంధనల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిస్కంలను విద్యుత్ శాఖ ఆదేశించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తొందరలోనే వెలువడే అవకాశం ఉంది.

# చిన్న వయసులోనే 'దంగల్' నటి మరణం.. కాలు గాయం ప్రాణం తీసింది..

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ నటించిన 'దంగల్' సినిమా.. ఎంతటి ప్రభంజనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఇప్పటికి టాప్ గ్రాసర్ స్థానంలో నిలిచింది. ఇక ఈ మూవీలో ఆమిర్ తో పాటు ప్రధాన పాత్రల్లో హీరో కూతుళ్లగా నటించిన ఫాతిమా, సన్యా, సుహాని భట్నాగర్ కూడా తమ నటనతో ఆడియన్స్ లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ఈ సినిమా తరువాత ఈ ముగ్గురికి ఇండస్ట్రీలో చాలా ఆఫర్లు వచ్చాయి. ఆ ఆఫర్స్ ని ఫాతిమా, సన్యా అందిపుచ్చుకొని వరుసగా సినిమాల్లో నటిస్తూ వచ్చారు. కానీ సుహాని మాత్రం.. యాక్టింగ్ నుంచి బ్రేక్ తీసుకోని స్టడీస్‌పై ఫోకస్ పెట్టాలని నిర్ణయం తీసుకుంది. ఆ క్రమంలోనే సినిమాలకు దూరమయ్యి స్టడీస్ లో బిజీ అయ్యింది. అయితే వెండితెరపై కనిపించకపోయినా.. సోషల్ మీడియా ద్వారా ఆడియన్స్‌ని పలకరిస్తూ ఉండేవారు. తనకి సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ వచ్చేది సుహాని. ఆ పిక్స్ లో సుహాని ట్రాన్స్‌ఫార్మేషన్, అందం చూసి నెటిజెన్స్ ఫిదా అయ్యేవారు. ఆమె అందాన్ని వెండితెరపై కూడా చూడాలని, సుహాని ఎంట్రీ కోసం ఎదురు చూస్తున్న అభిమానులకు.. షాకింగ్ న్యూస్ ఎదురైంది. 19 ఏళ్ళ వయసులోనే సుహాని మరణించిందన్న



వార్త అందర్నీ షాక్ కి గురి చేసింది. కొన్నాళ్ల క్రిందట సుహానికి ప్రమాదం అయ్యి కాలుకి గాయం అయ్యింది. ఇక ఆ చికిత్స సమయంలో తీసుకున్న కొన్ని మందులు సుహానిపై దుష్ప్రభావం చూపాయి. దీంతో ఆమె శరీరంలో నెమ్మదిగా ద్రవం పేరుకుపోవడంతో.. ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చేరారు. అక్కడ ట్రీట్మెంట్ తీసుకున్నా లాభం లేకుండా పోయింది. దీంతో చిన్న వయసులోనే ఆమె కన్నుమూసింది. సుహాని భట్నాగర్ మరణం పట్ల బాలీవుడ్ నటీనటులతో పాటు ఇతరులు సంతాపం తెలిపారు.

# అన్నదాతలకు షాక్...

## హర్యానాలో ఆందోళన చేస్తున్న రైతు మృతి




న్యూఢిల్లీ: డిమాండ్ల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న రైతులకు షాక్ తగిలింది. హర్యానాలోని అంబాలా సమీపంలో శంభు సరిహద్దు వద్ద ఆందోళన చేస్తున్న జ్ఞాన్ సింగ్ అనే రైతు శుక్రవారం ఉదయం కన్నుమూశాడు. గుండెనొప్పి ఉందని చెప్పడంతో అతన్ని వెంటనే రాజ్ పురాలోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ జ్ఞాన్ సింగ్ మరణించాడు. అతని వయసు 63 ఏళ్లు. జ్ఞాన్ సింగ్ స్వస్థలం పంజాబ్ లోని గురుదాస్ పూర్ జిల్లా అని తెలిసింది.

**భారత్ బంద్ పిలుపునకు మిశ్రమ స్పందన**


సంయుక్త కిసాన్ మోర్చాలో భాగస్వామిగా ఉన్న భారతీయ కిసాన్ యూనియన్ శుక్రవారం ఇచ్చిన భారత్ బంద్ పిలుపునకు మిశ్రమ స్పందన కనిపిస్తోంది. రైతులు, వ్యాపారులు తమ కార్యకలాపాలను బహిష్కరించి, ఆందోళనలో పాల్గొనాలని రైతు నైత పవన్ ఖటానా పిలుపునిచ్చారు. భారత్ బంద్ లో భాగంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోని ప్రధాన రహదారుల్లో టోల్ ప్లాజాల వద్ద రైతులు భారీయెత్తున ఆందోళనలో పాల్గొంటున్నారు. ఈ కారణంగా అనేక జాతీయ, ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. జలంధర్–అమృత్ సర్ ప్రధాన రహదారిపై కర్తార్ పూర్ వద్ద రైతులు ఆందోళన చేస్తుండటంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. లూధియానాలో బంద్ కారణంగా బస్సులు తిరగలేదు. పాటియాలాలో బంద్ లోపాల్గొన్న రైతులకు పంజాబ్ మహిళా కాంగ్రెస్ వర్కర్లు మద్దతు ప్రకటించారు. హిసార్ లో ఆర్టీసి బస్సుల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. కాగా మార్కెట్లు మాత్రం యధావిధిగా పనిచేశాయి. లల్రూ పట్టణంలో బంద్ ప్రభావం కనిపించలేదు. పాటియాలాలో బంద్ ప్రభావం అంతగా కనిపించలేదు.

# జగద్గురు రామభద్రాచార్య, సినీ కవి గుల్జార్‌కు జ్ఞానపీఠ్ అవార్డు




న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం శనివారం జ్ఞానపీఠ్ అవార్డులను ప్రకటించింది. ప్రముఖ ఉర్దూ కవి, బాలీవుడ్ సినీ గీత రచయిత గుల్జార్‌ను జ్ఞానపీఠ్ పురస్కారానికి ఎంపిక చేసింది. ఆయనతో పాటు సంస్కృత పాండిత్య దిగ్గజం జగద్గురు రామభద్రాచార్యను జ్ఞానపీఠ్ అవార్డుతో సత్కరించింది. గుల్కార్ హిందీ చిత్రాల్లో అనేక హిట్ పాటలకు సాహిత్య అందించారు. ఆయనను 2022లోనే కేంద్రం సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపిక చేసింది. ఆయన 1936 ఆగస్టు 18న ప్రస్తుత పాకిస్థాన్‌లోని జీలం జిల్లా దీనాలో జన్మించారు. గుల్జార్ అనేది ఆయన కలాం పేరు కాగా.. అసలుపేరు సంపూరణ్ సింగ్ కల్రా. తండ్రి పేరు మఖన్ సింగ్ కల్రా, తల్లిపేరు సుజన్ కౌర్. దేశ విభజన సమయంలో గుల్జార్ కుటుంబం భారత్‌కు వచ్చింది. ఆయన పుఖ్‌రాజ్, ఏక్ బూంద్ చంద్, చౌరస్ రాత్, రవి పార్, కుచ్ ఔర్ నజ్మాన్, యార్ జులాహే ప్రధాన రచనలు. ముంబైలోని వర్లీలో గుల్జార్ కార్ మెకానిక్‌గా పని చేశారు. సినీ నటి రాఖీని వివాహం చేసుకున్నారు. గుల్జార్ తన తొలి పాట బియల్ రాయ్ చిత్రం బందినిలో 'మోరా గోరా అంగ్ లై లే'. సద్మా సే ఏ జిందగీ గలే లగా లే, ఆంధీ సే తేరే బినా జిందగీ తదితర ఎన్నో పాటలు రాశారు. అలాగే ఆనంద్, గుడ్డి, బావర్చి, నమక్ హరామ్, దో దూనీ చార్, ఖామోషి, సఫర్ తదితర కథలు రాశారు. దేశంలోని ప్రముఖ ఉర్దూ కవుల్లో ఒకరిగా పేరుపొందారు. ఆయన కలం నుంచి అనేక ఉర్దూ కవితలు, షాయరీలు జరువారగా.. ఉర్దూ, పంజాబీతో పాటు పలు భాషల్లోనూ అనేక కథలను సైతం రాశారు. అలాగే పలు చిత్రాలకు నిర్మాతగానూ వ్యవహరించారు. మేరే అప్నే చిత్రాన్ని తొలిసారి నిర్మించారు. ట్రై, మౌసం, ఇజాజత్ చిత్రాలకు మూడు జాతీయ అవార్డులు, 47 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. 2004లో పద్మభూషణ్, 2013లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులు అందుకున్నారు. జగద్గురు రామభద్రాచార్యకి సైతం కేంద్రం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపిక చేసింది. పుట్టిన కొద్దిరోజులకే అంధత్వానికి గురైన ఆయన సంస్కృత పాండిత్య దిగ్గజంగా పేరుగాంచారు. రామభద్రాచార్య 1950 జనవరి 14న ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లాలో జన్మించారు. రామానంద శాఖకు చెందిన ప్రస్తుత నలుగురు జగద్గురువుల్లో ఒకరు. బాల్యంలోనే అంధత్వానికి గురైన ఆయన దివ్యాంగుల కోసం మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్‌లో యూనివర్సిటీని ప్రారంభించారు. జీవితకాల ఛాన్సెలర్ ఆయనే. ఆయన అసలుపేరు గిరిధర్ మిశ్రా. విశ్వవిద్యాలయం అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు వైకల్యాలున్న విద్యార్థులకు మాత్రమే అందిస్తుంది. రెండు నెలల వయసులోనే అంధత్వం బారినపడ్డారు. అయితే, ఆయన ఇన్నేళ్లలో ఎన్నడూ బ్రెయిలీ లిపిని ఉపయోగించకపోవడం విశేషం. ఆయన బహుభాషావేత్త. ఆయన మొత్తం 100 పుస్తకాలను రక్షించారు.

# అటు ఆ రాముడూ ఇటు ఆత్మారాముడూ....




శ్రీరామచంద్రుడి ఆహారంలో ఏ ఏ పదార్థాలుండేవి అన్న చర్చ ఆ మధ్య జరిగింది. అదే విషయం మీద అదేదో సినిమాను ఒక ఓటీటీ వేదిక వెనక్కి తీసుకుంది కూడా. ఆ కాలంలో రాముడు తాను పుట్టిన దేశంలో వంశంలో కులంలో ఏమి ఆహారం తినే ఆనవాయితీ ఉండేదో అదే తిని ఉంటాడు. కావాలంటే, వాల్మీకి రామాయణాన్ని సంస్కృతంలో చదువుకుని లేదా పుల్లెల శ్రీరామచంద్రుడు వంటి విద్వాంసుడి అనువాదాలు చదువుకుని తెలుసుకుంటే సరిపోతుంది. శ్రీరాముడు దేవుని అవతారమే తప్ప తానే దేవుడు కాదు కదా? ధర్మానికి ఏదో గ్లాని కలిగిందని మానవజన్మ ఎత్తి భూలోకం మీదికి వచ్చాడు. మనిషి పుట్టుక ఎత్తినందుకు, ఆహారనిద్రలు కష్టసుఖాలు వివాహసంతానాలు అన్నీ తప్పవు. మనలాగే జీవించి, మనలాగే బాధలూ బాదరబందీలూ అనుభవించాడు కాబట్టి, రాముడు మనసుకు దగ్గరగా అనిపిస్తాడేమో? కించిత్ కష్టానికి కూడా రామా అనుకుంటాం, అపచారం జరిగితే హేరామ్ అంటాం. తెగదెంపులు చేసుకోవాలంటే రాంరాం అనేస్తాం. రాముడెంతగా మన సంస్కృతిలో భాగమయ్యాడంటే, ఎంత రంగనాయకమ్మ అయితే మాత్రం రామరామ అనుకోరా? అని శ్రీరమణ గారు చమత్కరించారు! ఆకలేసినప్పుడు ఆత్మారాముడు అల్లాడిపోతున్నాడంటాము. అంటే మనలోపల ఉన్నది రాముడేనని అర్థం. ఆయనను పస్తు పెట్టకూడదు కదా? త్యాగరాజులూ రామదాసులు కూడా రాముడిని పాడుకుంటూ అన్నంలో కూడా రాముడిని చూసుకున్నారు కానీ, ఉపవాసాలు ఉండలేదు. తనకు మాలిన ధర్మం ఉండదన్నట్టే, దైవం కూడా ఉండదు. అన్నానికీ రాముడికీ మధ్య పోటీ రాకూడదు! ఆత్మారాముడికీ రాముడికీ పంతం వస్తే, రెండువైపులా రాములే కదా? ఎవరు గెలవాలి? రాముడిని అడ్డం పెట్టుకుని ఈ ఏడాది ఎన్నికలను అమోఘంగా, అమేయంగా గెలిచేయాలని నరేంద్రమోదీ ఆయన పరివారం అనుకుంటున్నారు. బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కలిగించిన భక్తిపారవశ్యాలు దేశప్రజలలో సజీవంగా ఉన్నాయని, పోలింగ్ దాకా పదిలంగా ఉంటాయని నమ్ముతున్నారు. శతాబ్దాల ఆరాటం ఫలించిన శుభతరుణం అనీ, కూలిన ఆత్మాభిమాన కేతనం తిరిగి రెపరెపలాడుతోందని చెప్పుకుంటున్న మాటలు రాజకీయ ఎంపికను తిరుగులేకుండా ప్రభావితం చేస్తాయని ఆశిస్తున్నారు. వాళ్లు అనుకోవడమే కాదు, మీడియా కూడా అదే వాస్తవాన్ని మోదీ ఇంటి కోడై కూస్తోంది. జట్టు కట్టలేని బలహీనతతో తమంతట తామే ఓటమిభావనలోకి కుంగిపోతున్న ప్రతిపక్షం కూడా మూడోసారి మోదీ విజయాన్ని ముందస్తుగానే అంగీకరిస్తున్నట్టు కనిపిస్తున్నది. మోదీ బృందానికి ఇప్పుడు కావలసినది కేవల విజయం కాదు, ఘనాతి ఘన విజయం! దేన్నైనా తిరగరాయగల, దేన్నైనా నిర్వచించగల, వెయ్యేళ్ల భవితవ్యాన్ని శాసించగల తిరుగులేని విజయం! మరి రాముడు అందుకు సహకరిస్తాడా? అంతగా సహకరిస్తాడా? తనకొక ఆలయం నిర్మించినందుకు కొంత ప్రసన్నత కలిగి ఉండవచ్చును కానీ, అంతకు మించిన విచక్షణ ఆ రామచంద్రప్రభువుకు ఉంటుంది కదా? ఎదుటి పక్షంలో రావణాసురుడు నిలబడి సవాల్ విసురుతుంటే, బహుశా, బాలరాముని కరుణాకటాక్షం మోదీ పైనే ప్రసరించే అవకాశం ఉండవచ్చు. కానీ, అవతలి పక్షంలో అశేషప్రజానీకంలోని 'ఆత్మారాముడు' నిలబడితే, శ్రీరాముడికి పెద్ద సంకటమే వచ్చిపడుతుంది. ఇప్పుడటువంటి క్లిష్టపరిస్థితి ఏదో వచ్చిపడుతున్నట్టుంది. అసలుకే మోసం రాకపోయినా, 400 సంఖ్యచుట్టూ పెట్టుకున్న ఆశలకు గండి పడే ప్రమాదం కనిపిస్తోంది. కొంతమంది కేంద్రమంత్రులు ఆ మాట అననే అన్నారు. దేశప్రజలు రామభక్తి తాదాత్మ్యంలో ఓలలాడుతుంటే, వారి దృష్టి మళ్లించడానికి ప్రతిపక్షం ఏవేవో వివాదాలు తెస్తోందని. ఉత్తరయి–దక్షిణం తగాదా గురించి ఆ మాట వచ్చింది. కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో రాష్ట్రాలు ఇచ్చే పన్ను ఆదాయం, రాష్ట్రాలకు దక్కే కేంద్ర కేటాయింపుల గురించిన ప్రస్తావన వచ్చింది. 'ఇట్లాగైతే కష్టం మరి, దక్షిణాది వాళ్లం ఆలోచించుకోవలసి వస్తుంది' అని కర్ణాటక కు చెందిన ఒక నాయకుడు అన్నాడు. తరువాత, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏకంగా ఢిల్లీలో ధర్నా చేశాడు. ఆయనకు కేరళ నుంచి, తమిళనాడు నుంచి మద్దతు వచ్చింది. ఇండియా కూటమిలోని ముఖ్యమంత్రులందరూ ఢిల్లీకి వెళ్లడమో, మద్దతు చెప్పడమో చేశారు. 400 గమ్యం చేరాలంటే దక్షిణ దిక్కున కూడా కొన్ని విజయాలు కావాలి. ఈ వివాదం వాతావరణాన్ని దారి మళ్లిస్తోందని బీజేపీకి అనిపించింది. అనిపిస్తే, దాన్ని విస్మరించి అప్రధానం చేయాలి కదా, లేదు, ప్రధానమంత్రి, ఆర్థికమంత్రి దీనికి జవాబు ఇచ్చే క్రమంలో మరింత ప్రాధాన్యం సమకూర్చారు! ఈ ఉత్తర, దక్షిణ చర్చ ఏదో సాధిస్తుందని కాదు కానీ, రామాలయ వాతావరణంలో కూడా దక్షిణాది ఎడంగా, పెడగా ఉండడమే మోదీ ప్రభుత్వానికి జీర్ణం కావడం లేదు. దేశంలో ఈ వైవిధ్యం ఏమిటి? ఇంకా ప్రశ్నలు మిగిలి ఉండడమేమిటి? కేంద్రాన్ని పట్టుకుని లెక్కలూ పత్రాలూ అడగడమేమిటి? ఈ పరిస్థితి కొనసాగకూడదని ఉన్నది కానీ, 400 లక్ష్యం చేరితే తప్పితే ఇటువంటి 'అరాచకాలు' సరిదిద్దడం కూడా సాధ్యం కాదు మరి! బడ్జెట్ సమావేశాలు కాగానే, అవసరమైన రాచకార్యాలూ తీసుకోవలసిన కీలకనిర్ణయాలూ తీసుకుని ఎన్నికల షెడ్యూలు ప్రకటించవచ్చుననుకుంటే, ఇప్పుడీ ఢిల్లీ ముట్టడి ముప్పు వచ్చిపడింది. ఈ వారం పదిరోజుల్లో ఎన్నికల తేదీల ప్రకటన వచ్చాక, రాజకీయ ప్రచార కార్యక్రమాల షెడ్యూలు ఒకటి, ఆధ్యాత్మిక కార్యక్రమాల షెడ్యూలు ఒకటి, విడివిడిగా రంగంలోకి దిగుతాయి. శోభాయాత్రల సందడి ఎన్నికల హడావిడికి సమీపంగా ఉంటే బాగుంటుందన్న ఆకాంక్షలూ ఉంటాయి. భక్తి వాతావరణం నుంచి రాజకీయ లాభం పిండుకోవాలని ఆశిస్తుంటే, ఏమిటి ఈ పంజాబ్ హర్యానా రైతులు మద్దతు ధర అంటూ వార్తావరణాన్ని అంతటినీ ఆక్రమిస్తున్నారు? కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం ఆర్థికవ్యవస్థను కుప్పకూల్చడమే అంటూ మార్కెట్ వాదులు సిద్ధాంతాలు చేస్తున్నారు. ఆ డిమాండ్ ఆమోదించే ప్రసక్తే లేదని కేంద్రప్రభుత్వం తేల్చిచెప్పింది. కానీ, వ్యవసాయోత్పత్తుల ధరలు ఏ ప్రాతిపదికన నిర్ణయించాలో సిఫారసు చేసిన స్వామినాథన్‌కు, మద్దతు ధర కోసం ఉద్యమించి స్వయంగా రైతు నాయకుడైన చరణ్ సింగ్‌కు ఈ ప్రభుత్వమే భారతరత్న ప్రకటించింది! ప్రభుత్వం మీద ఒత్తిడి పెట్టడమెలాగో తెలియడమే కాదు, దీర్ఘకాలం నిర్బంధాన్ని సహించగలిగిన సత్తా కూడా కలిగిన రైతాంగం ఇప్పుడు దేశరాజధానిలో మోహరించింది. వారు ఎంతవరకు విజయం సాధిస్తారో తెలియదు కానీ, ఇప్పుడు మాత్రం మోదీ పరివారం కోరుకున్న ఉద్వేగాల వ్యాప్తిని నిరోధించే ప్రయత్నం చేస్తున్నారు. పరిస్థితి చేతిలో లేకుండా పోయిందని, జనహృదయాలను ఆవరించడంలో మోదీ విజయవంతమయ్యారని బాధపడడం మానేసి, ప్రతిపక్షాలు ప్రజల వాస్తవ సమస్యలను మళ్లీ రంగం మీదికి తేవడానికి తమవంతు ప్రయత్నం చేయడం మంచిది. మహాబలశాలి అయిన ప్రత్యర్థిని నిలువరించడానికి చిన్నదో పెద్దదో ఏదో చేయలేకపోతే, పిల్లిలో ఎలుక ఐక్యం అయిపోయినట్టు, అధికారప్రవంతిలో కలిసిపోవడం మంచిది. ప్రజల ధ్యాసను తమవైపే నిలుపుకోవడానికి వివిధ పక్షాలు ప్రయత్నించడం సహజం. అన్నిరకాల శక్తియుక్తులూ హంగులూ కలిగిన పక్షం, ఆ ప్రయత్నం విజయవంతంగాను, విస్తృతంగానూ చేయగలదు.

# పురపాలిక కలేనా.....?



**స్టేషన్‌ఘన్‌పూర్ :** అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్న చందాన స్టేషన్‌ఘన్‌పూర్ మునిసిపాలిటీని ఏర్పాటు చేయడానికి అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతున్నాయి. మున్సిపాలిటీ చేయడానికి అన్ని అర్హతలు, జాతీయ రహదారి, రైల్వే స్టేషన్ ఉండడంతో పాటు రెవెన్యూ డివిజన్ కేంద్రంగా మారడం, ఘన్‌పూర్‌కు కోర్టు సైతం మంజూరు కావడంతో పాటు అతివేగంగా పట్టణీకరణ జరుగుతోంది. అయినా పురపాలకానికి ఘన్‌పూర్ నోచుకోకపోవడం విడ్డూరమని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు. ఘన్‌పూర్ కంటే తక్కువ జనాభా, విస్తీర్ణం తక్కువ ఉన్న మండల కేంద్రాలను గత ప్రభుత్వం ఘన్‌పూర్‌ను మాత్రం విస్మరించింది. గత ప్రభుత్వంలో ఇక్కడి నుంచి ఇద్దరు ఉపముఖ్య మంత్రులుగా పనిచేసి పురపాలకంగా మార్చలేకపో యారనే విమర్శలు నేటికి వినిపిస్తున్నాయి. 2018 ఎన్నికల ముందు నుంచి ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా చేయాలనే ప్రధాన డిమాండ్ ఉన్నప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 71 కొత్త మున్సిపాలిటీలను ప్రకటించినప్పటికీ ఘన్‌పూర్‌ను పక్కన పెట్టింది. తదనంతరం ప్రజల నుంచి ఒత్తిడి పెరగడంతో అసెంబ్లీ సమావేశాల్లో అప్పటి ఎమ్మెల్యే రాజయ్య మున్సిపాలిటీగా ఘన్‌పూర్‌ను ప్రకటించాలని కోరడంతో పాటు మంత్రివర్గం పరిశీలిస్తామని ప్రకటించడంతో అందరు సంతోషపడ్డారు. కాని అది కార్యరూపం దాల్చలేదు. గత ఏడాది ఫిబ్రవరి 27న హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని సోడాషాపల్లి గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ సభలో అప్పటి మంత్రి కేటీఆర్ ఘన్‌పూర్‌ను మునిసిపాలిటీ చేస్తామని, ప్రతిపాదనలు పంపాలని ప్రకటించారు.

# వేగంగా 'గృహజ్యోతి'....!

- అర్హులను నిర్ధారించే పనిలో విద్యుత్ శాఖ
- సర్వీసుల లెక్కింపునకు ప్రత్యేక యాప్
- ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సర్వే




**జఫర్‌గడ్ :** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న గృహజ్యోతి పథకం అమలుకు అడుగులు పడుతున్నాయి. వేసవికి ముందే విద్యుత్ వినియోగదా రులకు చల్లని కబురు చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధమవు తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేస్తుండగా.. తాజాగా మరో పథకం అమలుకు సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా గృహాలకు 200 యూనిట్ల ఉచిత్ విద్యుత్ ఇచ్చే ప్రణాళికపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా క్షేత్ర స్థాయిలో అర్హులను గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. వినియోగదారుల విద్యుత్ సర్వీసు నంబర్‌తో ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నంబరును అనుసంధానం చేసే ప్రక్రియ ప్రారంభమైం ది. ట్రాన్స్ కో ఆధికారులు ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌లో వినియోగదారుల వివరాలను నమోదు చేస్తున్నారు. ఈనెల 15వ తేదీలోపు నమోదు ప్రక్రియ పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశారు. తెల్ల రేషన్ కార్డు (ఆహార భద్రత కార్డు) కలిగిన గృహ విద్యుత్ వినియోగదారులు ఈ పథకానికి అర్హులు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ సరఫరా చే యనుంది. జిల్లాలోని రెండు విద్యుత్ డివిజన్‌ల పరిధి లో మొత్తం 1,37,650 గృహ వినియోగ విద్యుత్ సర్వీసు లు(కనెక్షన్లు) ఉండగా, ఇందులో 200 యూనిట్ల లోపు 1,36,053 గృహ సర్వీసులు ఉన్నాయి. ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని ఇళ్ల యజమానుల తో పాటు కిరాయిదారులకు కూడా వర్తింపజేస్తోంది.

# గ్రామీణ కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం



న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఇజిఎ) విషయంలో మోడీ సర్కారు అనుసరిస్తున్న వైఖరి, నిర్లక్ష్య తీరుకు వ్యతిరేకంగా కార్మికులు కదిలారు. జార?ండ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి వేలాది మంది జార?ండ్‌లోని రాంకా హైస్కూల్ మైదానంలో జాతీయ జన్ సున్వాయికి హాజరయ్యారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ సంఘర్ష్ మోర్చా, జార?ండ్ ఎంజిఎన్ఆర్ఇజిఎ వాచ్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్, కాంగ్రెస్ నాయకుడు కన్నయ్య కుమార్ సహ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్మికులు రోజురోజుకు ఎదుర్కొంటు న్న పెరుగుతున్న సవాళ్లను పరిష్కరించడం ఈ సమావేశం యొక్క ముఖ్యాంశం. జార?ండ్‌లోని లతేహార్‌కు చెందిన మహావీర్ పర్హయ్య పని, చెల్లింపులలో జాప్యం గురించి విచారం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న చాలా మంది తమ మనోభావాలను వెల్లడించారు. బీహార్‌లోని కతిహార్‌కు చెందిన ఫూల్ కుమారి పని కోసం డిమాండ్‌ను, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన భోలు పాండో సేవక్ లక్రా బడ్జెట్ కోతలు, డిజిటల్ హాజరు వ్యవస్థల విధింపుపై ఆందోళన వ్యక్తం చేశారు.

## బైడెన్ నెగ్గితే చూడాలని ఉంది:



**మాస్కో :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రెండోసారి కూడా అధ్యక్షుడు జో బైడెన్ నెగ్గితే చూడాలని ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆకాంక్షించారు. ట్రంప్‌తో పోలిస్తే బైడెన్ అనుభవజ్ఞుడని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో అమెరికా ప్రజలు ఎవరిని గెలిపించినా వారితో కలిసి తాము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, మాస్కో కోణంలో చూస్తే మాత్రం బైడెన్ గెలవాలని కోరుకుంటానని బుధవారం ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల మీద పుతిన్ వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి. ఉక్రెయిన్‌కు మరింత సైనిక సాయం అందించేందుకు బైడెన్ చేస్తున్న ప్రయత్నాల నేపథ్యంలో పుతిన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమెరికా అధ్యక్షుడి ఆరోగ్యంపై వస్తున్న ఊహాగానాలపై తాను వ్యాఖ్యానించడం సరికాదని పుతిన్ అన్నారు. ఎన్నికల ప్రచారం ఊపందుకున్న వేళ ఇలాంటి విమర్శలు తీవ్రరూపం దాలుస్తున్నాయన్నారు. బైడెన్ విధానాలు చాలా బలంగా ఉంటాయని, కొన్ని విషయాల్లో లోపాలను తాను ఆయనకు తెలియజేశానని చెప్పారు. ఎన్నికల్లో అమెరికా ప్రజలు ఎవరిని గెలిపించినా వారితో కలిసి తాము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, మాస్కో కోణంలో చూస్తే మాత్రం బైడెన్ గెలవాలని కోరుకుంటానని బుధవారం ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల మీద పుతిన్ వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి.

## ఇండోనేషియా ఎన్నికల్లో సుబియాంటోకు భారీ ఆధిక్యం



**జకార్తా :** అధ్యక్ష ఎన్నికల్లో ఇండోనేషియా రక్షణ మంత్రి ప్రబౌ సుబియాంటో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. అనధికారిక ఫలితాల మేరకు ప్రత్యర్థులపై ఆయన గణనీయమైన ఆధిక్యాన్ని చూపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. శీఘ్రగణన బ్యాలెట్ల ఆధారంగా ప్రబౌ సుబియాంటోకు దాదాపుగా 58 శాతం ఓట్లు పోలైనట్లు స్వతంత్ర పోస్టలర్స్ తెలిపారు. ఎన్నికల సంఘం ప్రాథమిక లెక్కింపు నెమ్మదిగా కొనసాగుతోందని, ప్రబౌకు 57.7 శాతం ఓట్లు నమోదు కాగా, ప్రత్యర్థులు అనిస్ బస్వెదన్, గంజర్ ప్రనోవ్‌లు వరుసగా 25 శాతం, 17 శాతంతో వెనుకబడ్డారని తెలిపారు. దేశవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో నమూనా ఓట్ల ఆధారంగా శీఘ్రగణన జరుగుతుంది. ఇండోనేషియాలో ఓట్ల లెక్కింపు సుదీర్ఘ ప్రక్రియ. అధికారిక ఫలితాల వెల్లడికి దాదాపు నెల రోజుల వరకు సమయం పట్టొచ్చు. 2004 నుంచి జరిగిన ప్రతి అధ్యక్ష ఎన్నికలోనూ శీఘ్రగణన అంచనాల ఆధారంగానే తుది ఫలితాలొచ్చాయి. అధ్యక్ష ఎన్నికల్లో తాను విజయం సాధించినట్లు ప్రబౌ సుబియాంటో ప్రకటించారు. జకార్తాలోని ఓ స్టేడియంలో మద్దతుదారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అత్యుత్సాహం కూడదని, వినయంగా ఉండాలని, ఈ విజయం దేశ ప్రజలందరి విజయం కావాలని అన్నారు. శీఘ్ర గణన ఫలితాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు మాజీ అధ్యక్షుడు జొకొ విడొడొ కుమారుడు జిబ్రన్ రకబుమింగ్ రాకా కూడా ఉన్నారు. శీఘ్రగణన బ్యాలెట్ల ఆధారంగా ప్రబౌ సుబియాంటోకు దాదాపుగా 58 శాతం ఓట్లు పోలైనట్లు స్వతంత్ర పోస్టలర్స్ తెలిపారు.

## హింసాకాండకు వ్యతిరేకంగా మణిపూర్ మహిళల నిరసన



**ఇంఫాల్ :** మణిపూర్‌లో గత తొమ్మిది నెలలుగా కొనసాగుతున్న హింసాకాండకు వ్యతిరేకంగా ఆ రాష్ట్రంలో మహిళలు వీధుల్లోకి వచ్చారు. గ్రామాలపై సాయుధులు చేస్తున్న దాడులకు వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ప్రధానంగా ఇంఫాల్‌లోని ఐదు జిల్లాల్లో పౌర సంఘం పీపుల్స్ అలయన్స్ ఫర్ పీస్ అండ్ ప్రోగ్రెస్ మణిపూర్ నేతృత్వంలో మహిళలు ఈ నిరసనలు నిర్వహించారు. మణిపూర్ ప్రాదేశిక, పరిపాలనా, సమగ్రతను పరిరక్షించాలని మహిళలు నినాదాలు చేశారు. గ్రామస్థులను లక్ష్యం చేసుకుని సాయుధ దుండగులు చేస్తున్న దాడులను ఖండించారు. సాయుధులకు ఆయుధాలు, మందుగుండు సామాగ్రి లభించడంపై కేంద్రం, దాని దర్యాప్తు సంస్థలు దృష్టి పెట్టాలని మహిళలు డిమాండ్ చేశారు. ఈ కారణంగానే గ్రామాలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. గత ఏడాది మే నుంచి మణిపూర్‌లో హింసాకాండ చెలరేగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా బుధవారం కూడా కక్చింగ్ జిల్లాలోని సుగ్ను గ్రామంపై దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. ఆయుధాలు దోచుకున్న ఘటనలో ఆరుగురి అరెస్టుమణిపూర్ రైఫిల్స్ ఆయుధాగారం నుంచి ఆయుధాలు, మందుగుండు చోరీ చేసిన ఘటన లో ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నట్లు అధికారులు గురువారం వెల్లడించారు. నిందితుల నుంచి నాలుగు ఇన్సాస్ రైఫిళ్లు, ఒక ఎకె ఘటక్-2, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్‌తో కూడిన కొన్ని మ్యాగజైన్లు, 9 ఎఎం మందుగుండు సామాగ్రి ఉన్న 16 చిన్న పెట్టెలను వారి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సాయుధులతో వీడియో.. హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్‌సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఒక వీడియోలో సాయుధ దుండగులతో కలిసి కనిపించిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌ను మణిపూర్ అధికారులు సస్పెండ్ చేశారు. చురచంద్‌పూర్ జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ సియామ్‌లాల్‌పాల్ ఇటీవల సాయుధ వ్యక్తులతో కలిసి ఒక వీడియోలో కనిపించారు. ఇది దుష్ప్రవర్తనకు సమానంగా అధికారులు భావిస్తూ తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ అతనిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ మేరకు జిల్లా ఎస్‌పి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ముందస్తు అనుమతి లేకుండా స్టేషన్ వదిలి వెళ్లవద్దని ఆదేశించారు.

## రఫాను వీడుతున్న పాలస్తీనియన్లు...!



గాజా : ఇజ్రాయిల్ బలగాలు వైమానిక, భూతల దాడులను పెంచడంతో గతంలో 'సురక్షిత నగరం'గా పరిగణించిన దక్షిణ నగరం రఫా నుండి కూడా పాలస్తీనియన్లు తరలివెళుతున్నారు. దాడులు ఉధృతమైన నేపథ్యంలోనే ప్రాణ భయంతో రఫా నుండి పారిపోతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా, ఖాన్ యూనిస్‌లోని నాసర్ ఆస్పత్రిలో చిక్కుకుపోయిన వారు కూడా అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. సోమవారం రాత్రి ఆస్పత్రిని ఖాళీ చేయాల్సిందిగా ఆదేశించిన కొద్దిసేపటికే ఇజ్రాయిల్ దళాలు స్నిపర్ (పొంచి వుండి జరిపే) దాడులకు దిగిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో 67 మంది మరణించినట్లు పాలస్తీనియన్ వైద్య అధికారులు తెలిపారు. ల ఆ సమయంలో డజన్లసంఖ్యలో ప్రజలు ఆసత్రిలో చిక్కుకుపోయారని తెలిపారు. అనంతరం 14 నివాసాలు, మూడు మసీదులపై కూడా సైన్యం దాడులు జరిపింది. ఇప్పటివరకు ఇజ్రాయిల్ దాడుల్లో 28,576 మంది పాలస్తీనియన్లు మరణించగా, సుమారు 68,291 మంది గాయపడినట్లు అధికారులు ప్రకటించారు. ప్రాణభయంతో పరుగులు తీస్తున్న వారిపై ఇజ్రాయిల్ దళాలు దాడికి దిగడాన్ని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా తీవ్రంగా ఖండించాయి. ఇకనైనా ఇజ్రాయిల్ తన మిత్రులు, అంతర్జాతీయ సమాజం ఇచ్చే సూచనలను పాటించాలని ఆయా దేశాల నేతలు పేర్కొన్నారు.

## సంసద్ మహారత్న అవార్డు అందుకున్న టీజీ వెంకటేష్, విజయసాయి రెడ్డి



కర్నూల్ : పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా అద్భుతమైన పనితీరును కనపర్చిన వారికి ఇచ్చే ప్రతిష్టాత్మకమైన 14 వ సంసద్ మహారత్న అవార్డును ఎంపి విజయసాయి రెడ్డి , రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అందుకున్నారు. రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో టీజీ వెంకటేష్ రవాణా , పర్యాటకం, జాతీయ రహదారులు, పౌర విమానయానం, రైల్వే భద్రత, సాంస్కృతిక శాఖలకు సంబంధించి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా వ్యవహరించారు. ఈ ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు అందర్నీ ప్రశంసలు అందుకున్నారు. ఈ క్రమంలోనే ప్రైమ్ పాయింట్ ఫౌండేషన్ అనే సంస్థ 2019 నుంచి 2022 వరకు ఈ ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా అత్యుత్తమ సేవలందించిన వెంకటేష్ కు సంసద్ మహారత్న అవార్డును ప్రకటించింది. 2022 -23 సంవత్సరానికి సంబంధించిన ఈ అవార్డును కొత్త ఢిల్లీలోని న్యూ మహారాష్ట్ర సదన్ లో జరిగిన కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ తమిళ సై సౌందర రాజన్, పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల మీదుగా ఇదే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ప్రస్తుత చైర్మన్ ఎంపీ విజయసాయిరెడ్డి తో కలిసి శనివారం నాడు టీజీ వెంకటేష్ అందుకున్నారు అవార్డు అందుకున్న వెంకటేష్ కు పలువురు ప్రజాప్రతినిధులతో పాటు రాజకీయ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## బంజారాలకు చైతన్య ప్రదాత..!

ఏ యుగాన్ని చూసినా ఆ యుగంలో ఒక పుణ్య పురుషుడు ఉద్భవిస్తాడు. అతడు ధర్మాన్ని, నీతిని ఏకం చేసి జాతి కోసం పాటు పడతాడు. అలా వచ్చినవారే శ్రీరాముడు, కృష్ణుడు, మహమ్మద్ ప్రవక్త, యేసుక్రీస్తు. ఇదే విధంగా బంజారా జాతిలో చూసినట్లయితే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్. మహారాజ్ సేవాలాల్ బంజారా జాతిని ఒక తాటిపై తీసుకు వచ్చాడు. వారిలో చైతన్యం నింపాడు. వారికి ధర్మాన్ని బోధించి, ఆచరించే విధంగా ప్రోత్సహించాడు. బంజారా సంప్రదాయాన్ని, సంస్కృతిని కాపాడాలని ఆదేశించాడు. సేవాలాల్ మహరాజ్ జగదాంబ దేవి ఉపాసకుడు. దేవిని నిరంతరం ఆరాధించేవాడు. నిరంతరం బంజారా జాతికోసమే పాటుపడేవాడు. సేవాలాల్ మహరాజ్ 15 ఫిబ్రవరి 1739లో అనంతపూర్ జిల్లా గుత్తి మండలం సేవాఘడ్ రాంజీనాయక్ తండాలో జన్మించాడు. ఈయన దేవి మేరమ్మ (జగదాంబ) అనుగ్రహంతో జన్మించాడు. తల్లి ధర్మణిబాయి, తండ్రి భీమానాయక్. భీమా నాయక్‌కి సంతానం లేకపోతే దేవి మేరమ్మ (జగదాంబ) గురించి ఘోరమైన తపస్సు చేస్తాడు. అతని తపస్సును మెచ్చి దేవి మేరమ్మ 'భీమా ఎందుకు ఇంత ఘోరమైన తపస్సు చేస్తున్నావు. ఏం ఆపద వచ్చింద' ని అడుగుతుంది. భీమా 'తల్లి నాకు సంతానం లేద' ని చెబుతాడు. 'నీకు సంతానం ఇస్తాను కానీ, నాకో వాగ్దానం చెయ్యాలి. దానికి నీవు ఒప్పుకుంటే సంతానం ప్రసాదిస్తాను' అని చెప్పింది. భీమా 'సరే తల్లి' అని అంటాడు. అప్పుడు మేరమ్మ 'నీ తొలిచూరు బిడ్డను నాకు భక్తుడిగా చెయ్యి' అని అడుగుతుంది. సంతానం లేని భీమా ఆలోచించకుండా అలాగే మాట ఇస్తాడు. అప్పుడు దేవి మేరమ్మ 'కాళ్యాకుండ్' (కాళ్యాకుండ్ అనే పేరు గల నీటిగుండం)లో స్నానం చేసి తన ఒంటిపైన మైలని ముద్దగా చేసి ఇస్తుంది. అప్పుడు భీమా నాయక్‌కి సేవ, హప్పు, బద్దు, భాణ అనే నలుగురు కుమారులు జన్మించారు. అందులో పెద్దవాడు సేవాలాల్ మహారాజ్ పెరిగిన తరువాత కొంత కాలంలో మేరమ్మ (జగదాంబ) ప్రత్యక్షమై సేవాలాల్‌ని నాకు అప్పజెప్పమని భీమనాయక్‌ను అడుగుతుంది. అమ్మ వారికి ఇచ్చిన వాగ్దానం ప్రకారం సేవాలాల్ అందుకు ఒప్పుకోడు. తల్లిదండ్రులు సేవాలాల్‌ను అమ్మవారికి అప్పగిస్తుంటే నేను శాకాహారిని జగదాంబ మాంసాహారి కనుక ఆమెకు నేను ఎలాంటి జీవాలను బలి చేయదలచుకోలేదని అంటాడు. అప్పుడు మేరమ్మ సేవాలాల్‌కు ఎన్నో కష్టాల పాలు చేస్తుంది. అయిన సేవాలాల్ చలించడు. చివరకు తండా వాసులను కష్టాల పాలు చేస్తుంది. ఇదంతా సేవాలాల్ కారణంగా జరుగుతుందని తండావాసులు, తండా నుంచి ఆయనను బహిష్కరిస్తారు. కానీ అమ్మవారికి మేకలను బలి ఇస్తే అమ్మవారు శాంతిస్తారని ప్రజలు నమ్ముతారు. వారి కోరిక మేరకు సాతీ భావానీలకు మేకపోతు బలి ఇవ్వడానికి నిశ్చయించుకుంటారు. ఏడు మేకలను ఏడుగురు అమ్మవారుల ముందు ఉంచుతారు. కాని సేవాలాల్ ప్రజల మూఢనమ్మకానికి ఏకీభవించడు. ఎందుకంటే ఆయన అమాయక మూగజీవుల్ని బలి చేస్తుంటే చూడలేక, ఒకవేళ అమ్మవారికి బలే ఇష్టమైతే నేనే బలైపోతానని సేవాలాల్ ప్రజల సమక్షంలో తన తలను ఖండిరచుకొని అమ్మవారి కాళ్ళ దగ్గర పడేస్తారు. నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇచ్చి ఆదుకోమని ప్రార్థిస్తాడు. దేవి సేవాలాల్ శిరస్సును తిరిగి అతని శరీరానికి జోడించి జీవం పోస్తుంది. ఇన్నాళ్ళు నేను పెట్టే పరీక్షలో సేవాలాల్ నెగ్గాడు. నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు అయిన ఇతని నాయకత్వంలో ప్రయాణించండి అని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి సేవాలాల్ జగదాంబమాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి అన్ని విద్యలను నేర్చుకొని బంజారాల సేవలో నిమగ్నమయ్యాడు. ఆరునెలల ప్రాయంలోనే సేవాలాల్ కొండపైన చాముండేశ్వరీ దేవతా మూర్తులతో ఆటలు ఆడుకునేవాడు. సేవాలాల్- చాముండేశ్వరి అమ్మవారు ఆటలు ఆడడం రహస్యంగా భీమా నాయక్ గమనించి అడిగితే ప్రతి దినం అలాగే ఆడుకుంటామన్నాడు. తల్లిసద్ది కట్టిస్తే అది ఎవరికో ఇచ్చి ఆవుల వెంట అడవులోనికి పోయేవాడు. బంకమట్టితో రొట్టెలు చేసి తినేవాడు. ఈ విచిత్ర ప్రవర్తన తల్లిదండ్రులకు తండాలోని ప్రజలకు ఆశ్చర్యం కలిగించేది. సేవాలాల్ మహారాజ్ ఆలమందను మేపడానికి గడ్డి, నీళ్ళు ఉన్న ప్రదేశానికి తీసుకెళ్ళేవారు. అలా వలసలుగా ఆంధ్రప్రదేశ్ ఆనంతపురం జిల్లా నుంచి మహారాష్ట్ర పౌర్యఘడ్ వరకు వెళ్ళారు. ఆ క్రమంలో హైదరాబాద్‌ని నిజాం పరిపాలిస్తున్నాడు. నిజాం సేవాలాల్ మహిమను చూసి అతనికి కొన్ని కొండన్ని కానుకగా ఇచ్చాడు. అవే నేటి 'బంజారా హిల్స్'. జంగీ, భంగీలు ఆవులను నైజాం ప్రాంతంలోని బిడారులకు దానం చేసుకుంటూ వెళ్తున్నప్పుడు ఆ ఆవుల మందను నైజాం సైన్యం అడ్డగిస్తుంది. జంగీబుూ భంగీ, సైనికుల మధ్య యుద్ధం జరుగుతుంది. నిజాం సైనికులు ఓడిపోతారు. ఈ విషయం నిజాంకి తెలియజేస్తారు. అప్పుడు నిజాం జంగీ, భంగీ ధైర్యసాహసాలకు మెచ్చి వారిని రాజ దర్బారుకు ఆహ్వానించి ఒక రాజపత్రము (శాసనం) విడుదల చేస్తాడు. ఆ శాసనం ప్రకారం జంగీ, భంగీ వారి ఆవుల మందలు ఎక్కడైన మేపుకొనుటకు పూర్తి స్వేచ్ఛను కల్పించాలని, ఎక్కడైతే నవాబుల గుర్రాలు మేస్తాయో అక్కడ కూడా జంగీ, భంగీల మందలు మేస్తాయి. బంజార భాషలో ఇలా అంటారు. రంజన్ కా పాణి (కుండలోని నీళ్ళు), ఛప్పర్ కా ఘాస్ (పచ్చని గడ్డి), ఏక్ దిన్ కా తీన్ ఖూన్ మాపి (ఒక్క రోజులో మూడు హత్యలు మాఫీ), జహా అసఫ్ ఖాన్ కా ఘోడ (ఎక్కడి వరకు అసఫ్ ఖాన్ గుర్రాలు సంచరిస్తాయో), వహా జంగి, భంగీ కా బైల్ (అక్కడి వరకు జంగి, భంగీల ఎడ్లు ప్రయానిస్తాయి) నిజాం రాజ్యంలో ఎక్కడైనా, ఎప్పుడైనా జంగి, భంగీల ఆలమందలు పచ్చని గడ్డి మేయవచ్చు. నీళ్ళు తాగవచ్చు. వారిని ఎవరు కూడా ఆపడానికి లేదు. పన్నులు వసూలు చేయడం చేయకూడదని ఆజ్ఞ ఇచ్చాడు. ఇలా సంత్ సేవాలాల్ మహారాజ్ అనంతపురంలో మొదలు పెట్టిన వలసను కొనసాగిస్తూ పోయాడు.

# 6 నెలల పాటు ఈ పండు తిన్నారంటే.. వృద్ధులకూ పాదరసం లాంటి జ్ఞాపకశక్తి!



నేటి కాలంలో గుండె జబ్బుల కారణంగా మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. జీవనశైలిలో కొద్దిపాటి మార్పులు, సరైన ఆహారం తీసుకుంటే గుండు జబ్బుల నుంచి తేలికగా బయటపడొచ్చు. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించే ఆహారాల్లో అవకాడో ముందు వరుసలో ఉంటుంది. అవోకాడో పండు శాస్త్రీయ నామం పెర్సియా అమెరికా. ఈ పండును వారానికి రెండు సార్లు తింటే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం చాలా వరకు తగ్గుతుందని నిపుణులు సూచిస్తున్నారు. దీనితో పాటు ఆహారంలో ఫైబర్, మోనోశాచురేటెడ్ కొవ్వులను కూడా చేర్చుకోవాలి. ఎందుకంటే ఇవన్నీ మన గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో అవకాడో పాత్ర కీలకమైనది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే, దాని వల్ల అనేక సమస్యలు పుట్టుకొస్తాయి. అయితే మార్కెట్లో అవకాడో ధర అధికంగా ఉంటుంది. దీని అధిక ధర కారణంగా చాలా మంది దీనిని తినేందుకు సాహసించరు. మరైతే ఎలా అనుకుంటున్నారా?అందుకు ఓ పరిష్కారం ఉంది. అవకాడో కొని తినలేకపోతే.. దానికి బదులుగా రోజువారీ ఆహారంలో అరటిపండ్లు, బాదం, చియా గింజలు, వేరుశెనగలు తిన్నా సరిపోతుంది. అవకాడో తినడం వల్ల దీనిలోని పోషకాలు శరీరాన్ని సోడియం, చక్కెర, కొలెస్ట్రాల్ లేకుండా ఉంచుతాయి. ఈ పండులో కేలరీలు చాలా సమృద్ధిగా ఉంటాయి. శరీరానికి మేలు చేసే తగినంత కొవ్వు వీటిల్లో ఉంటుంది. ఫలితంగా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. క్యాన్సర్, కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంచుతుంది. ఇందులో కొవ్వులో కరిగే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి బూస్టర్‌గా పనిచేస్తుంది. అవోకాడోలో 20 ముఖ్యమైన విటమిన్లతోపాటు మినరల్స్, వివిధ పోషకాలు ఉంటాయి. అవకాడోలో విటమిన్-ఇతో పాటు లుటిన్, కెరోటిన్, జియాక్సంతిన్ కూడా పుష్కలంగా ఉంటాయి. అవకాడో పండులో ఫైబర్ ఉంటుంది. ఫలితంగా ఇది జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఈ పండు శరీరంలో ఎలాంటి నొప్పులనైనా తగ్గించడంలో సహాయపడుతుంది. ఆరు నెలల పాటు నిరంతరంగా అవకాడో తింటే వృద్ధులు కూడా వారి జ్ఞాపకశక్తిని మెరుగుపరచుకోవచ్చుట.

## గర్భం దాల్చిన మొదటి మూడు నెలలు ఈ తప్పులు అస్సలు చేయకూడదు..!



గర్భం అనేది ప్రతి మహిళకు ఎంతో సంతోషకర సమయం. ఒక స్త్రీ గర్భం దాల్చినప్పుడు, అది ఆమె జీవితంలో అత్యంత అందమైన క్షణం. గర్భధారణ సమయంలో మహిళలు తమ రాబోయే బిడ్డ గురించి ఎన్నో కలలు కంటారు. ఈ సమయంలో మహిళలు ఒత్తిడి, అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. ఈ సమయంలో స్త్రీల శరీరం చాలా సున్నితంగా ఉంటుంది. అందుకే వారికి అదనపు జాగ్రత్తలు అవసరం. ఈ సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న అది తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. అందులోనూ గర్భం దాల్చిన మొదటి మూడు నెలల కాలం అత్యంత సున్నితమైనది. అందుకే గర్భిణీలు ఈ సమయంలో కొన్ని తప్పులు చేయకుండా ఉండాలి. గర్భం దాల్చిన వారు భారీ వ్యాయామాలకు దూరంగా ఉండాలి. గర్భం దాల్చినంత మాత్రాన వ్యాయామం పూర్తిగా మానేయవలసిన అవసరం లేదు. బాగా అలిసిపోయే వ్యాయామాలకు బదులు వాకింగ్, యోగాలాంటి సౌకర్యవంతమైన వ్యాయామాలు చేయటం మంచిది. వ్యాయామం చేసే శక్తి ఒక్కొక్కరికి ఒక్కోలా ఉంటుంది. దాని ఆధారంగా చేయగలిగేంతవరకే వ్యాయామం చేయాలి. శక్తికి మించిన వ్యాయామం వల్ల గర్భస్రావం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. కాబట్టి, గర్భం దాల్చిన మొదటి మూడు నెలలు తేలికపాటి వ్యాయామం మాత్రమే చేయండి. గర్భిణీ తమ మానసిక ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో హార్మోన్లు, శరీరంలో చాలా మార్పులు జరుగుతుంటాయి. అటువంటి పరిస్థితిలో మానసిక ఒత్తిడి కూడా చాలా వరకు పెరుగుతుంది. ఇది గర్భధారణ సమయంలో అస్సలు మంచిది కాదు. అందుకు ఒత్తిడి, ఆందోళన లేకుండా ప్రశాంతంగా ఉండటం మంచిది. గర్భధారణ సమయంలో మీరు ప్రశాంతంగా సరిగ్గా నిద్రపోవాలి. నిద్ర లేకపోవడం, నిద్రలేమి మీ ఆరోగ్యాన్ని నాశనం చేస్తుంది. అంతేకాకుండా, గర్భధారణ సమయంలో మీరు ఎక్కువగా అలసిపోతారు. అందువల్ల ఆరోగ్యకరమైన నిద్ర చాలా ముఖ్యం.


# వృద్ధాప్యంలోనే క్యాన్సర్ ముప్పు ఎందుకు....?

ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రాణాంతక వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ఒక్కసారి వచ్చిందంటే చాలు జీవితాంతం వేధించే సమస్య బారిన పడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది.మారుతోన్న జీవన విధానం, తీసుకుంటున్న ఆహారం మార్పుల కారణంగా క్యాన్సర్ బారిన పడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్షల సంఖ్యలో క్యాన్సర్ కారణంగా మరణిస్తున్నారు. ఇదిలా ఉంటే ఒకప్పుడు కేవలం వృద్ధాప్యంలో ఎక్కువగా క్యాన్సర్ బారిన పడే వారు కానీ ప్రస్తుతం. చిన్న వయసు వారికి కూడా క్యాన్సర్ సోకుతోంది. ఇదిలా ఉంటే వైద్యుల లెక్కల ప్రాకరం 50 ఏళ్లు నిండిన వారి క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ప్రపంచవ్యాప్తంగా 70 శాతం కంటే ఎక్కువ క్యాన్సర్ మరణాలు 50 ఏళ్లు పైబడిన వారిలో సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇంతకీ క్యాన్సర్ బారిన పడే వారిలో అధిలు వృద్ధులు ఉండడానికి అసలు కారణం ఏంటి.? వృద్ధాప్యంలోనే క్యాన్సర్ ముప్పు ఎందుకు ఎక్కువగా ఉంటుంది.? వృద్ధాప్యంలో శరీరంలో జరిగే మార్పులు, సెల్ డ్యామేజ్ పెరగడం, రోగ నిరోధక వ్యవస్థ బలహీనపడటం వంటి అనే కారణాల వల్ల క్యాన్సర్ బారిన పడే ప్రమాదం పెరుగుతంది. కణాలలో మార్పులు వయసు పెరిగే కొద్దీ మన శరీరంలోని కణాలకు కూడా వయసు పెరుగుతుంటుంది. కణాలలో జరిగే తప్పులను మ్యుటేషన్‌గా పిలుస్తారు. ఇది వృద్ధాప్యంలో ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా వయుసు మళ్లిన కొద్దీ.. రోగ నిరోధక శక్తి సైతం తగ్గిపోతుంది. దీంతో వ్యాధి ప్రభావం శరీరంపై ఎక్కువగా ఉంటుంది.




శరీరం బలహీనంగా మారుతుంది. కణాలను బాగుచేయడంలో బలహీనంగా మారడమే కాకుండా మన రక్షణ వ్యవస్థ కూడా బలహీనంగా మారుతుంది. చిన్నతనంలో మన శరీరం వ్యాధులతో పోరాడడంలో శక్తివంతంగా ఉంటుంది.

# క్యాబేజీ ఆరోగ్యానికి మంచిదే...



చలికాలం చివరిలో ఉన్నాం.. ఇపుడు కూడా క్యాబేజీని వండుతున్నారు. దీనితో చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అయితే క్యాబేజీ అపానవాయువుకు కారణమవుతుంది. క్యాబేజీ, బ్రోకలీ వంటి క్రూసిఫెరస్ కూరగాయలు కడుపులో గ్యాస్‌ను కలిగిస్తాయి. అయితే అసలు క్యాబేజీని తినాలా? వద్దా అని ఆలోచిస్తున్నారా? ఇది మీకోసమే.. ఎక్కువమంది రకరకాల కూరగాయలను దాదాపు ప్రతిరోజూ వినియోగిస్తారు. ఇలా చేయడం వలన శరీరానికి మంచిది కదా.. లేదా ఏమైనా అనరోగ్యమా అనే విషయం పై పెద్దగా దృష్టి పెట్టరు. తత్ఫలితంగా ఏ కూరగాయలు తమ శరీరానికి హానికరమో చాలా మందికి తెలియదు. క్యాబేజీ అదే జాబితాలో ఉంది. చలికాలం అంతా ఈ కూరగాయలను తినండి. ఇప్పుడు శీతాకాలంకు గుడ్ బై చెప్పి.. వేసవి కాలానికి వెల్కం చెప్పే సమయంలో ఉన్నాం.. కనుక ఇప్పుడు క్యాబేజీని ఎక్కువగా ఉపయోగిస్తుంటే ఒక్కసారి ఆలోచించండి.. క్యాబేజీలో ఫాస్పరస్, కాల్షియం, సోడియం పుష్కలంగా ఉంటాయి. ఈ పదార్థాలు వివిధ ఎముక సమస్యలను తొలగిస్తాయి, ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. క్యాబేజీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వయస్సు సంబంధిత ఎముకల సమస్యల నుండి బయటపడటానికి కూడా సహాయపడుతుంది. సాధారణంగాక్యాబేజీలో ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. క్యాబేజీ కడుపు నొప్పి, పేగు అల్సర్‌లను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. అయితే శరీరంలో ఏదైనా జబ్బు ఉంటే ఈ కూరగాయ తినకూడదు.. అది మీకు తెలుసా? నిజానికి పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం క్యాబేజీ జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఫలితంగా గ్యాస్ట్రిటిస్ పెరుగుతుంది. క్యాబేజీ అపానవాయువుకు కారణమవుతుంది. క్యాబేజీ, బ్రోకలీ వంటి క్రూసిఫెరస్ కూరగాయలు కడుపులో గ్యాస్‌ను కలిగిస్తాయి. ఏది ఎక్కువైనా ఆరోగ్యానికి మంచిది కాదు. అలాంటప్పుడు ముందుగా కొద్ది మొత్తంలో తినడానికి ప్రయత్నించండి. మీకు ఏదైనా అసౌకర్యం అనిపిస్తుందో లేదో చూడండి. సమస్య ఉంటే క్యాబేజీని తినకపోవడమే మంచిది.

## ఖాళీ కడుపుతో గుడ్లు తింటున్నారా!



మన శరీరానికి అవసరమైన పోషకాలు, శక్తిని అందించడంలో సహాయపడే ఉత్తమ ఆహారాలలో గుడ్లు ఒకటి. గుడ్లు ఆరోగ్యకరమైన ప్రోటీన్లు, అమైనో ఆమ్లాలకు ఉత్తమ మూలం. గుడ్లు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. అయితే, రోజుకు ఎన్ని గుడ్లు తినొచ్చు..? ఉడికించిన గుడ్లు తింటే కొవ్వు పెరుగుతుందా..? గుడ్లు ఎప్పుడు తినడం మంచిది..? ఉడికించిన గుడ్లు ఖాళీ కడుపుతో తింటే ఏమవుతుంది..? ఇలాంటి సందేహాలతో గుడ్లు తినేందుకు చాలా మంది ఆందోళనలో పడుతుంటారు. ఇక కొందరు గుడ్లు తినడానికి ఇష్టపడతారు.. కానీ బరువు పెరుగుతారనే భయంతో వాటికి దూరంగా ఉంటారు. ఇక ఖాళీ కడుపుతో గుడ్డు తింటే ఏమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. రోజుకు ఒక గుడ్డు లేదా రెండు గుడ్లు తినడం వల్ల కండరాలను సరిచేయడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీవక్రియ సజావుగా సాగడానికి సహాయపడుతుంది. ఇది మీ శరీరానికి సరైన మొత్తంలో ప్రోటీన్ ఇస్తుంది. అయితే, గుడ్లలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల, ఎక్కువ గుడ్లు తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతుంది. శరీరంలోని కండరాలను బలంగా మార్చడానికి గుడ్డు ఉపయోగపడుతుంది. సాధారణంగా ఉడికించిన గుడ్లలో ఉండే కోలిన్ మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. గుడ్డులో ఉండే తెల్లసొనలో ప్రోటీన్లు, అమినో యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. అందుకే ప్రతిరోజూ ఉదయాన్నే ఒక ఉడికించిన గుడ్డు తినాలి. వీటిలో దాదాపు 78 కేలరీలు ఉంటాయి. శరీరానికి అవసరమైన కొవ్వు, ప్రొటీన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఉడికించిన గుడ్డును ఖాళీ కడుపుతో తినటం వల్ల లాభాలు కలుగుతాయి. గుడ్లు కంటి సమస్యలను నయం చేయడంలో కూడా ఉపయోగపడతాయి. కంటి సమస్యలను పరిష్కరిస్తుంది. గుడ్లలో కెరోటినాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. వయసు పెరిగే కొద్దీ కంటికి సంబంధించిన అనేక సమస్యలను ప్రజలు ఎదుర్కొంటారు. జియాక్సంతిన్ , లుటిన్ మూలకాలు కనిపిస్తాయి. ఖాళీ కడుపుతో ఉడికించిన గుడ్లు తినడం చాలా మంచిది. ఉడికించిన గుడ్డు శరీరం నుండి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. రోజూ ఖాళీ కడుపుతో ఉడికించిన గుడ్డు తినటం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో బాగా పనిచేస్తుంది.

# ఎండు చేపలతో ఆరోగ్య ప్రయోజనాలు.....?



ఎండు చేపలు వాసన ఎక్కువ వస్తాయని చాలా మంది ఎక్కువగా తినరు. కానీ వీటిని తినడం వల్ల ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు జరుగుతుంది. ఎండు చేపల్లో ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అందుకే వీటిని తింటే రక్తనాళాలు చాలా ఈజీగా శుభ్రం అవుతాయి.దీంతో పాటు గుండె ఆరోగ్యం కూడా చాలా బాగా మెరుగు పడుతుంది. వారానికి ఒకసారి అయినా ఎండు చేపల్ని తింటే.. రక్తం గడ్డ కట్టడం సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.శరీరంలో యూరిక్ యాసిడ్ లెవల్స్‌ను కూడా తగ్గించే గుణాలు.. ఎండు చేపల్లో లభిస్తాయి. కాబట్టి క్రమం తప్పకుండా తీసుకుంటే కీళ్ల నొప్పుల సమస్య కూడా దూరం అవుతుంది.ఎండు చేపల్లో ప్రోటీన్ కూడా మెండుగా లభిస్తుంది. కాబట్టి ఎండు చేపలు తినడం వల్ల శరీరంలో దెబ్బతిన్న కణాజాలాన్ని నిర్మించేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. దీంతో పాటు శరీరంలోని హార్మోన్లు, ఎంజైమ్‌లు ఇతర రసాయనాల సమతుల్యం చేసేందుకు ముఖ్య పాత్ర పోషిస్తుంది.ఎండు చేపల్లో క్యాల్షియం అనేది చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి రక్తపోటుతో బాధ పడేవారు వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం సులభంగా ఉపశమనం లభిస్తుంది. అంతే కాకుండా తీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ఉంటారు.

# హాలీవుడ్ రేంజ్‌కి తగ్గేలా లేదు..




బాహుబలి సిరీస్, ఆర్‌ఆర్‌ఆర్‌ల తర్వాత రాజమౌళి పంథా మార్చారు. మారిన ఇమేజ్‌నూ, మార్కెట్‌నూ దృష్టిలోపెట్టుకొని, స్థాయికి తగ్గట్టు అడుగులు వేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. మహేశ్‌బాబుతో ఆయన రూపొందించనున్న సినిమాకు సంబంధించి ప్రతి విషయంలోనూ ఆచితూచి అడుగులేస్తున్నారట దర్శకధీరుడు. ఈ సినిమా స్క్రిప్ట్‌వర్క్ ఇప్పటికే పూర్తికావచ్చిందని సమాచారం. ఇక అధికారికంగా ప్రకటించి, షూటింగ్ మొదలపెట్టడమే తరువాయి. దీనికోసం అమెరికాకు చెందిన ఓ క్యాస్టింగ్ ఏజెన్సీతో రాజమౌళి చర్చలు జరిపారన్నది తాజా వార్త. అలాగే ఇందులోని పాత్రధారుల విషయంలోనూ రకరకాల పేర్లు వినిపిస్తున్నాయి. కథానాయికగా ఇండోనేషియాకు చెందిన చెల్సియా ఎలిజబెత్ ఇస్తాన్ నటించనున్నట్టు విశ్వసనీయ సమాచారం. అలాగే ప్రముఖ హాలీవుడ్ నటుడు క్రిస్ హెమ్స్‌వర్త్ కీలక పాత్ర పోషించనున్నట్టు తెలిసింది. సాంకేతిక నిపుణుల విషయంలో కూడా గతానికి భిన్నంగా అడుగులేస్తున్నారు రాజమౌళి. ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా పి.ఎస్.వినోద్, వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్‌గా ఆర్.సి.కమల్ కణ్ణన్, ప్రొడక్షన్ డిజైనర్‌గా మోహన్ బింగి, ఎడిటర్‌గా తంబిరాజు వ్యవహరించనున్నారని ఫిల్మ్ వర్గాల టాక్. 'ఎస్ఎస్ఎంబీ29' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం రూపొందనున్నట్టు గతంలో వార్తలు రాగా, దాన్ని తొలగించి 'ఎస్ఎస్ఆర్ఎంబీ' అనే వర్కింగ్ టైటిల్‌ని ఖరారు చేసినట్టు సినీవర్గాలు చెబుతున్నాయి. వ్యాపారపరంగా రాజమౌళీ ఇమేజ్‌ని కూడా దృష్టిలోపెట్టుకొని, మహేశ్, రాజమౌళి ఇద్దరి పేర్లు కలిసివచ్చేలా వర్కింగ్ టైటిల్‌లో మార్పులు చేశారట. ఇక ఈ సినిమాకు 'మహారాజ్' అనే పేరును రాజమౌళి పరిశీలిస్తున్నారని తెలిసింది. ఈ టైటిల్‌పై ఒక్కొక్కరి స్పందన ఒక్కోలావుంది. మరి ఇందులోని నిజానిజాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.






# దసరాకు రానున్న దేవర



ఎన్టీఆర్ నటిస్తున్న తాజా చిత్రం 'దేవర' దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ విషయాన్ని మేకర్స్ శుక్రవారం ప్రకటించారు. తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్‌లో ఎన్టీఆర్ రౌద్రరసపూరితంగా కనిపిస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దసరా బరిలో ఈ సినిమా వస్తుండటంతో ఎన్టీఆర్ అభిమానులు సంబరపడిపోతున్నారు. తీర ప్రాంత నేపథ్య కథాంశంతో భారీ యాక్షన్ హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఎర్ర సముద్రం నేపథ్యంలో విడుదల చేసిన ఈ చిత్ర ఫస్ట్‌గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రత్నవేలు, సంగీతం: అనిరుధ్ రవిచందర్, ప్రొడక్షన్ డిజైనర్: సాబు సిరిల్, రచనా-దర్శకత్వం: కొరటాల శివ.

# అప్పుడు సరోజ...
# ఇప్పుడు శీలావతి?

'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' తర్వాత అనుష్క నుంచి ఒక్క సినిమా కూడా రాలేదు. కథల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరించడమే ఈ జాప్యానికి కారణం అని తెలుస్తున్నది. ఎట్టకేలకు స్వీటీ ఓ చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. కథను ఓకే చేయడమేకాక, గప్‌చిప్‌గా షూటింగ్ కూడా కానిచ్చేస్తున్నది. ఇంతకీ ఆ సినిమా ఏంటా! అనుకుంటున్నారా? అనుష్కతో 'వేదం' లాంటి గొప్ప సినిమాను తెరకెక్కించిన క్రిష్ దర్శకత్వంలో మళ్లీ ఓ సినిమా చేస్తున్నది అనుష్క. ఈ సినిమాకు 'శీలావతి' అనే ఆసక్తికరమైన టైటిల్ ఖరారు చేసినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నిజానికి 'శీలావతి' అంటే ఓ రకం చేప పేరు. మరి ఈ సినిమాకు ఆ పేరు పెట్టడానికి గల కారణం ఏంటి? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. 'వేదం'లో అనుష్క పోషించిన సరోజ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయింది, రానున్న ఈ 'శీలావతి' కూడా ఆమె కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచిపోతుంది అని యూనిట్ సభ్యులు అంటున్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో ఈ చిత్రం రూపొందుతున్నట్టు టాక్. సాయిమాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తున్నారు. క్రిష్, సాయిమాధవ్ కలయికలో వచ్చిన కృష్ణంవందేజగద్గురుమ్, కంచె, గౌతమీపుత్ర శాతకర్ణి చిత్రాలు ఎంతటి విజయాలను అందుకున్నాయో తెలిసిందే. వాటికి ఏ మాత్రం తగ్గని సామాజికస్పృహతో కూడిన ఇతివృత్తంతో ఈ సినిమా రూపొందుతున్నట్టు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతున్నది.



# అది పాన్ ఇండియా సమస్య



కెరీర్ ప్రారంభమైన నాటినుంచి కామెడీ సినిమాలకే పెద్ద పీట వేస్తూ యాభై పైచిలుకు చిత్రాలు పూర్తిచేసేశారు అల్లరి నరేశ్. సెకండ్ ఇన్నింగ్స్ మొదలయ్యాక, కామెడీని పక్కనపెట్టి సీరియస్ సబ్జెక్టులను ఎంచుకుంటూ నటుడిగా కూడా సత్తా చాటుతూ వచ్చారు. కాగా, ఇప్పుడు మళ్లీ కామెడీ జానర్‌కి తిరిగివచ్చారాయన. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం చేస్తూ 'ఆ ఒక్కటీ అడక్కు'పేరుతో సినిమా చేస్తున్నారు అల్లరి నరేశ్. రాజీవ్ చిలక నిర్మిస్తున్న ఈ చిత్రం టైటిల్‌తోపాటు ఫస్ట్ లుక్, గ్లింప్స్‌ను శుక్రవారం మేకర్స్ విడుదల చేశారు. ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమా ఇప్పటికీ చాలామందికి అభిమాన చిత్రం. ఇప్పుడు ఆయన తనయుడు అల్లరి నరేశ్ అదే పేరుతో సినిమా చేయడం ఇక్కడ ఆసక్తిని రేకెత్తిస్తున్న అంశం. ఇందులో గణ అనే పాత్రను పోషిస్తున్నారు నరేశ్. అతని పెళ్లి గురించి ఇంట్లోవాళ్లూ, బయట మిత్రులు అడగడంతో 'ఆ ఒక్కటీ అడక్కు' అని 'పెళ్లి అనేది పాన్ ఇండియా సమస్య' అని చెప్పడం గ్లింప్స్‌లో హైలైట్. వచ్చే నెల 22న విడుదల కానున్న ఈ చిత్రంలో 'జాతిరత్నాలు'ఫేం ఫరియా అబ్దుల్లా కథానాయిక. ఈ చిత్రానికి కెమెరా సూర్య, సంగీతం: గోపీసుందర్.

# ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన జర్మనీ.. త్వరలో భారత్..!




జపాన్‌ను వెనక్కి నెట్టిన జర్మనీ.. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. గత 14 ఏళ్లుగా మూడో స్థానంలో ఉన్న జపాన్..నాలుగో స్థానానికి పడిపోయింది. ఆర్థిక మాంద్యం ప్రభావానికి లోనవుతున్న జపాన్‌ను వెనక్కి నెట్టి జర్మనీ మూడో స్థానంలో నిలిచింది. తాజా గణాంకాల మేరకు గత సంవత్సరం జపాన్ ఆర్థిక వ్యవస్థ 1.9 శాతం జీడీపీ వృద్ధిని నమోదు చేసుకుంది. జపాన్‌ను వెనక్కి నెట్టిన జర్మనీ.. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. గత 14 ఏళ్లుగా మూడో స్థానంలో ఉన్న జపాన్..నాలుగో స్థానానికి పడిపోయింది. ఆర్థిక మాంద్యం ప్రభావానికి లోనవుతున్న జపాన్‌ను వెనక్కి నెట్టి జర్మనీ మూడో స్థానంలో నిలిచింది. తాజా గణాంకాల మేరకు గత సంవత్సరం జపాన్ ఆర్థిక వ్యవస్థ 1.9 శాతం జీడీపీ వృద్ధిని నమోదు చేసుకుంది. గత ఏడాది జపాన్ 4.2 ట్రిలియన్ డాలర్ల వాస్తవిక జీడీపీ నమోదు చేసుకోగా.. జర్మనీ 4.4 ట్రినియన్ డాలర్లు నమోదు చేసుకుంది. దేశంలో వృద్ధుల సంఖ్య పెరగడం, పిల్లల సంఖ్య తగ్గడం జపాన్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. ఫలితంగా జపాన్ పోటీతత్వాన్ని, ఉత్పాదకతను కోల్పోతోందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. డాలర్‌తో పోలిస్తే యెన్ విలువ పతనం కావడంతో జపాన్ ఆర్థిక పరిస్థితి బలహీనపడింది. డాలర్‌తో పోలిస్తే జపాన్ కరెన్సీ 2022లో దాదాపు 20 శాతం క్షీణించగా, 2023లో ఏడు శాతం పడిపోయింది. ఒకప్పుడు అగ్ర రాజ్యం అమెరికా ఆర్థిక వ్యవస్థను ఛాలెంజ్ చేసిన జపాన్.. ఇప్పుడు క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోతోంది. 1990ల నుంచి జపాన్ ఆర్థిక వ్యవస్థ జోరు తగ్గింది. 2010 నాటి వరకు జపాన్ ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చలామణి అయ్యేది. అయితే ఆ దేశాన్ని చైనా వెనక్కి నెట్టి.. రెండో స్థానాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు చైనా ఆర్థిక వ్యవస్థ పరిణామం జపాన్ కంటే నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. ఇప్పుడు జపాన్ మరో స్థానాన్ని కోల్పోయి.. జర్మనీ కంటే దిగువన నాలుగో స్థానానికి పరిమితం అయ్యింది. యూరప్ దేశాల్లో జర్మనీ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది.

## అత్తాపూర్‌లో ఎస్సేనుషియా సెలూన్ లాంజ్‌ను ప్రారంభించనున్న ఎంపీ రంజిత్ రెడ్డి



**హైదరాబాద్ :** హైదరాబాదీలకు సరికొత్త అనుభూతిని అందించేందుకు విలాసవంతమైన సెలూన్ అత్తాపూర్ లో ఎంట్రీ ఇచ్చేసిందని టెలివిజన్ ప్రొడ్యూసర్ కౌన్సిల్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ షరీఫ్ అన్నారు అంతర్జాతీయ బ్రాండ్‌లతో అందం, వ్యక్తిగత సౌందర్యం, కేశ సంరక్షణలో సేవలు అందించేందుకు ఎస్సెనుషియా సెలూన్ లాంజ్ అత్తపూర్‌లో ఈనెల 16వ తేదీన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ప్రారంభించనున్నారని ఆయన చెప్పారు.ఇక్కడ హెయిర్ కటింగ్, స్టైలింగ్, కలరింగ్, ఫేషియల్, చేతులను, పాదాలను అందంగా తీర్చిదిద్దే పద్ధతి, స్కిన్ కేర్.. ఇలాంటి సర్వీసులు స్త్రీ, పురుషులకు అందిస్తున్నారు. అని ఆయన అన్నారు.కొత్త టెక్నాలజీతో కూడిన సెలూన్ ఇంటీరియలర్‌లు, అధునాతన సీటింగ్, ఇటాలియను థీమ్ వంటివి కస్టమర్‌లకు ఎంతో అనుకూలంగా ఉంటాయి. అంతేకాదు సెలూన్ లో నెయిల్ టెన్షన్స్, జెల్ పాలిష్, రిఫిల్స్ వంటి అనేక సేవలను అందిస్తున్నారు. స్నేహపూర్వకమైన వాతావరణాన్ని కల్పించడంలో ఎస్సెనుషియా సిబ్బంది ముందుంటారని ఎస్సెనుషియా యజమానురాలు స్వాతిరెడ్డి చెప్పారు.. కాఫీ లేదా జ్యూస్ తాగుతూ, ఆహ్లాదకరమైన సంగీతం వింటూ ఎస్సెనుషియా సర్వీసులు అందుకునే అవకాశం ఇక్కడ మాత్రమే లభిస్తుందని వర్ధమాన నటుడు సోహెల్ అన్నారు సాధారణంగా మగవాళ్ళు అందానికి ప్రాధాన్యం ఇవ్వరు కానీ తమ సెలూన్ ను సందర్శించిన వాళ్ళు మరో పది మందికి చెప్పేలా తమ సేవలుంటాయని చెప్పారు.

## వ్యాపార చెల్లింపులకు హెచ్డీఎఫ్‌సీ ఎస్ఎంఈ క్రెడిట్ కార్డులు




దేశంలోనే అతిపెద్ద ప్రయివేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్.. వ్యాపారులు, స్వయం ఉపాధిపై జీవిస్తున్న వారు, సూక్ష్మ, మధ్య తరహా పారిశ్రామికవేత్తల కోసం కొత్తగా నాలుగు క్రెడిట్ కార్డులు తీసుకొచ్చింది. వ్యాపార లావాదేవీలన్నీ క్రెడిట్ ఫెసిలిటీ ఆధారంగా సాగుతున్న నేపథ్యంలో వ్యాపారుల కోసం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తెచ్చిన క్రెడిట్ కార్డులు ఎలా ఉపయోగ పడతాయో చూద్దాం. సదరు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్లో ఆవిష్కరించిన నాలుగు క్రెడిట్ కార్డులపై 55 రోజుల వడ్డీ రహిత రుణ పరపతి లభిస్తుంది. ఇప్పటికే క్రెడిట్ కార్డుల మార్కెట్‌లో అత్యధిక వడ్డీ రహిత రుణ పరపతి కల్పిస్తున్న బ్యాంక్ తమదేనని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తెలిపింది. చిన్న వ్యాపారులు, పారిశ్రామికవేత్తల వ్యాపారాల్లో లావాదేవీలకు ఈ క్రెడిట్ కార్డులు మరింత ఫ్లెక్సిబిలిటీగా, సౌకర్యవంతంగా ఉంటాయి. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పారిశ్రామికవేత్తల (ఎంఎస్ఎంఈ)ల పేమెంట్స్ పరిష్కారాలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్.. బిజ్ ఫస్ట్, బిజ్ గ్రో, బిజ్ పవర్, బిజ్ బ్లాక్ అనే పేరులతో కొత్త క్రెడిట్ కార్డులు ఆవిష్కరించినట్లు తెలిపింది. వ్యాపార లావాదేవీలన్నీ క్రెడిట్ ఫెసిలిటీ ఆధారంగా సాగుతున్న నేపథ్యంలో వ్యాపారుల కోసం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తెచ్చిన క్రెడిట్ కార్డులు ఎలా ఉపయోగ పడతాయో చూద్దాం.

## ప్రాసెసింగ్ సెంటర్‌ల గ్లోబల్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోన్న మెటల్‌బుక్....




**హైదరాబాద్ :** గ్లోబల్ మెటల్స్ సప్లై చైన్ కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అయిన మెటల్‌బుక్, కొత్త బిజినెస్ వర్టికల్స్, ప్రొడక్ట్ కేటగిరీలు, వినియోగదారుల అనుకూల టెక్-ఫస్ట్ యాప్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది.జూన్ 2023లో 15 మిలియన్ల డాలర్ల సిరీస్ ఏ ఫండింగ్ రౌండ్ ముగిసిన తరువాత ఈ ఆవిష్కరణ జరిగింది. ఈసందర్భంగా మెటల్‌బుక్ సహ వ్యవస్థాపకుడు రాఘవేంద్ర ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ.. తమ విస్తరించిన అంతర్జాతీయ కార్యకలాపాలు, కొత్త మెటల్ కేటగిరీలలోకి ప్రవేశించడం విభిన్న శ్రేణి పరిశ్రమలకు సేవ చేయడంలో తమ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. తాము భవిష్యత్తు దిశగా ప్రయత్నాలు చేస్తున్నప్పుడు, సమగ్రత, ఆవిష్కరణ, కస్టమర్ సెంట్రిక్ విధానం, స్థిరత్వం తమ ఘనమైన పునాది, వృద్ధి, లాభదాయకతను సాధించడానికి తమకు సహాయపడుతుందని తాము భావిస్తున్నామన్నారు. తాము 4-5 సంవత్సరాల్లో పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ) కోసం ప్లాన్ చేయడానికి ముందు మార్కెట్ ఇన్వెస్టర్లకు తగిన ట్రాక్ రికార్డ్ ఉందని నిర్ధారించుకోవాలనుకుం టున్నామన్నారు. 2022లో కంపెనీ సీడ్ రౌండ్‌కు నాయకత్వం వహించిన యాక్సిలర్ వెంచర్స్ ప్రిన్సిపాల్ నందన్ వెంకటాచలం మాట్లాడుతూ.. మెటల్‌బుక్, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌ప్లేస్ వ్యాపారాలలో ఒకటిగా అవతరించిందన్నారు. వారు తమ గ్లోబల్ ఫుట్‌ప్రింట్‌ను రూపొందించడం, కొత్త వ్యాపారాలను జోడించడం కొనసాగిస్తున్నందున సంతోషిస్తున్నామన్నారు. ఫౌండమెంటల్‌లో జనరల్ పార్టనర్ శుభంకర్ భట్టాచార్య మాట్లాడుతూ.. ఆర్పీ పుల్కిత్, అమన్ నాయకత్వంలో, మెటల్‌బుక్ సర్క్యులర్ ఎకానమీని ఎనేబుల్ చేసే సొల్యూషన్‌ల సూట్‌ను అందించడం ద్వారా మెటల్ పరిశ్రమకు అత్యంత ప్రసిద్ధ వన్-స్టాప్-షాప్‌గా వికసించిందన్నారు. వారు తమ మార్కెట్‌లో అగ్రగామి స్థానాన్ని పెంచుకోవడం చూసి సంతోషిస్తున్నామన్నారు. ఈసందర్భంగా మెటల్‌బుక్ సహ వ్యవస్థాపకుడు రాఘవేంద్ర ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ.. తమ విస్తరించిన అంతర్జాతీయ కార్యకలాపాలు, కొత్త మెటల్ కేటగిరీలలోకి ప్రవేశించడం విభిన్న శ్రేణి పరిశ్రమలకు సేవ చేయడంలో తమ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. తాము భవిష్యత్తు దిశగా ప్రయత్నాలు చేస్తున్నప్పుడు, సమగ్రత, ఆవిష్కరణ, కస్టమర్ సెంట్రిక్ విధానం, స్థిరత్వం తమ ఘనమైన పునాది, వృద్ధి, లాభదాయకతను సాధించడానికి తమకు సహాయపడుతుందని తాము భావిస్తున్నామన్నారు.

## చమురు వినియోగంపై ఈవీల ప్రభావం ఎంత..?



భారత దేశానికి ఎంతోకాలంగా ముడి చమురు సరఫరా చేస్తున్న సౌదీ అరామ్‌కో దేశంలో మరింత పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆయిల్ టు కెమికల్స్ వ్యాపారంలో 20% వాటా కోసం 15 బిలియన్ డాలర్ల బిడ్ వేసి విఫలమైన సంగతి తెలిసిందే. తాజాగా పెట్రోకెమికల్స్ బిజినెస్‌లో ఆసక్తి కనబరుస్తున్నట్లు చెబుతుంది. విద్యుత్ వాహనాలు పెరుగుతున్నా ప్రపంచంలో చమురు వినియోగం తగ్గదని చెబుతుంది. దాంతో ఇండియాలో మరింత వ్యాపారానికి ఆస్కారం ఉన్నట్లు సౌదీ అరామ్‌కోలో స్ట్రాటజీ అండ్ మార్కెట్ అనాలిసిస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఫహద్ అల్ ధుబైబ్ ఓ మీడియాతో తెలిపారు. భారతదేశంలో జనాభా పెరుగుదలతోపాటు పారిశ్రామికీకరణ ప్రణాళికలు అధికమవుతున్నాయిని ధుబైబ్ అన్నారు. 'గత రెండు దశాబ్దాలుగా భారత్ ఎంతో అభివృద్ధి చెందింది. 2050 వరకు దాదాపు 100 కోట్ల మంది ప్రజలు అధికంగా ఇంధనాన్ని వినియోగించనున్నారు. చమురుతోపాటు రానున్న రోజుల్లో పెట్రోకెమికల్స్‌లోనూ గణనీయమైన వృద్ధికి అవకాశం ఉంది. భారత్‌లో హైడ్రోకార్బన్లు, అవసరమైన రసాయనాలు, పదార్థాలను శుద్ధి చేయడంలో పెట్టుబడులు పెట్టేందుకు అరామ్‌కో పరిశీలిస్తుంది. భారతదేశానికి అరామ్‌కో ప్రధాన ఎల్‌పీజీ సరఫరాదారుగా ఉంది' అని చెప్పారు. 'ఇప్పటికీ చాలామంది బయోమాస్ లేదా కలపను వినియోగించి వంట చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డేటా ప్రకారం ఏటా ఇంట్లో పొగవల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా దాదాపు 4 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఇవి తగ్గాలంటే ప్రతి ఇంట్లో ఎల్‌పీజీ వినియోగించాలి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ రెన్యువెబుల్ ఎనర్జీకి అయ్యే ఖర్చులను తగ్గించేందుకు కృషి చేయాలని అరామ్‌కో యోచిస్తోంది' అని ధుబైబ్ తెలిపారు.

## వర్టికల్ కెమెరాతో ఐఫోన్ 16 సిరీస్.. డిజైన్ ఫీచర్స్ లీక్!




ఆపిల్ బ్రాండ్ ప్రియులు కొత్త ఐఫోన్ సిరీస్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రతి సంవత్సరం, ఆపిల్ కొత్త ఫీచర్లతో అప్‌గ్రేడ్ వెర్షన్‌తో కొత్త ఫోన్‌ను విడుదల చేస్తుంది. గతేడాది సెప్టెంబర్‌లో ఐఫోన్ 15 సిరీస్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. కాగా, ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఐఫోన్ 16 విడుదల కానుంది. అయితే, విడుదలకు ముందు ఈ ఫోన్ ఫీచర్లు ఏమిటి? ఈ ఫోన్‌లో కంపెనీ ఎలాంటి కొత్త మార్పులు తీసుకురానుందనే దానిపై ఇప్పటికే చర్చలు మొదలయ్యాయి. తాజాగా, ఐఫోన్16 కు సంబంధించిన కీలక ఫీచర్లు, డిజైన్, ధర విషయాలు ఆన్ లైన్లో లీక్ అయ్యాయి. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.. ఆన్ లైన్లో లీకైన వివరాలను పరిశీలిస్తే.. ఐఫోన్ 16 సిరీస్ లో వెనుకవైపు కెమరా సెటప్ పూర్తిగా మారనున్నట్టు కనిపిస్తోంది. బ్యాక్ కెమెరా ఈసారి వర్టికల్ గా ఉండనున్నట్టు కన్పిస్తోంది. ఐఫోన్ 15 సిరీస్ లో ఇది చతురస్ర ఆకారంలో ఉంది. ఐఫోన్ 16 లో మాత్రం పొడవుగా ఉండే మాత్ర ఆకారంలో కెమెరా సెటప్ ఉండేలా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే ఐఫోన్ 16 సిరీస్ లో మొత్తం ఐదు మోడల్స్ రానున్నాయి. ఐఫోన్ 16 ఎస్ఈ, ఐఫోన్ 16 ప్లస్ ఎస్ఈ, ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ పేర్లతో ఇవి రానున్నాయి. దీంతో ఐఫోన్ ఎస్ఈ మోడల్స్ ను ఐఫోన్ 16 సిరీస్ లో విలీనం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐఫోన్ 16 ఎస్ఈ, ఐఫోన్ 16 ప్లస్ ఎస్ఈలో వెనుకవైపు ఒకే కెమెరా ఉండనున్నట్లు కన్పిస్తోంది. ఐఫోన్ 10 ను పోలి ఉన్నట్లు తెలుస్తోంది. ఐఫోన్ 16 లో మాత్రం డ్యూయల్ కెమెరా సెటప్ ఉండనుంది. ఐఫోన్ 16 ప్రో, 16 ప్రో మ్యాక్స్ మోడల్స్ లో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ కన్పిస్తోంది. ఈ మూడు మోడల్స్ లోనూ కెమెరా వర్టికల్ గా ఉంటుంది. ప్రస్తుత ఐఫోన్ 15 సిరీస్ లో వెనుకవైపు కెమెరా సెటప్ స్క్వేర్ షేప్ లో ఉంది. ఇక ధర విషయానికి వస్తే ఐఫోన్ 16 ఎస్ఈ ధర రూ. 58,000 గా ఉండే అవకాశం ఉందని టిప్ స్టర్ ఎక్స్ లో పోస్టు చేశారు. ఇది 128 జీబీ స్టోరేజీ ధర. ఐఫోన్ 16 ఎస్ఈ ప్లస్ ధర రూ. 66,000 గా ఉండవచ్చని పేర్కొన్నారు. ఇది 256 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర. అలాగే ఐఫోన్ 16 వెనీలా మోడల్ ధర కూడా రూ. 58,000 గా ఉండవచ్చన్నారు. ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ ధరలు మాత్రం వరుసగా రూ. 83,000, రూ. 91,000 ఉండవచ్చని టిప్ స్టర్ రివీల్ చేశారు.

# ఘనంగా షర్మిల తనయుడి వివాహం



ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల తనయుడు రాజారెడ్డి, ప్రియా అట్లూరి వివాహం జోథ్ పూర్ లో నేడు జరిగింది ఈ నేపథ్యంలో . షర్మిల తన కుమారుడి హల్దీ వేడుకకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. కంగ్రాచ్యులేషన్స్ రాజా-ప్రియా అంటూ ట్వీట్ చేశారు. మీరిద్దరూ సంతోషంగా ఉండాలి అంటూ దీవించారు. ఈ వేడుకల్లో షర్మిల, బ్రదర్ అనిల్ కుమార్, షర్మిల కుమార్తె అంజలి రెడ్డి, వైఎస్ విజయమ్మ, ప్రియా అట్లూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రాజారెడ్డి, ప్రియా అట్లూరి నిశ్చితార్థం జనవరి 18న హైదరాబాదులోని గోల్కొండ రిసార్ట్స్ లో ఘనంగా జరిగింది.

కాగా, వీరి వివాహ వేడుకలు రాజస్థాన్ లోని జోథ్ పూర్ లో ఈ నెల 16 నుంచి మూడ్రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు. నేడు వివాహం జరగగా రేపు విందు ఏర్పాటు చేశారు.


# విద్యుత్ సంస్థల్లో బిసి ఉద్యోగులకు తీవ్ర అన్యాయం



హైదరాబాద్: విద్యుత్ సంస్థల్లో బిసి ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు , రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 61 సంవత్సరాలుగా పెంచారని, ఆవిధంగా చూసినట్లయితే డైరెక్టర్ పోస్టులకు గరిష్ట వయస్సు పరిమితిని 62 నుండి 65 సంవత్సరాలకు పెంచవలసి ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు విద్యుత్ సంస్థల్లో బిసి, ఓసి ఉద్యోగులు చీఫ్ ఇంజనీర్ స్థాయి పదోన్నతి పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పదోన్నతుల్లో ఎస్సి,ఎస్టి ఉద్యోగులకు కల్పిస్తున్న రిజర్వేషన్లను లోపభూయిష్టంగా అమలు చేసినట్లు ఆయన ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల ఉత్తర్వుల ప్రకారం 2019లో తెలంగాణ ప్రభుత్వము విద్యుత్ సంస్థల్లో 2014 నుండి కల్పించిన అన్ని పదోన్నతులను సమీక్షించి బిసి, ఓసి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆదేశించినప్పటికీ, అట్టి ఉత్తర్వులు నేటికీ అమల్లోకి నోచుకోలేదన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో ,ఎస్‌పిడిసిఎల్‌లలో డైరెక్టర్ పోస్టుల భర్తీకోసం ప్రకటలను జారీ చేశారన్నారు.ప్రస్తుతం విద్యుత్ సంస్థల్లో చీఫ్ జనరల్ మేనేజర్, చీఫ్ ఇంజనీర్ స్థాయి పోస్టుల్లో ఎస్సి,ఎస్టి, ఉద్యోగులు సుమారుగా 30 మంది అర్హత కలిగి ఉన్నారని తెలిపారు. గరిష్ట వయసు పరిమితిని 65కు పెంచకుండా డైరెక్టర్ ఉద్యోగుల డైరెక్టర్ పోస్టులను నియమించినట్లయితే బిసి, ఒసిలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, అందుకే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వెంటనే స్పందించి డైరెక్టర్ పోస్టుల భర్తీలో గరిష్ట వయస్సును 62 నుంచి 65కు పించి నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, తెలంగాణ విద్యుత్ సంక్షేమ సంఘం నుండి కోడెపాక కుమార్ స్వామి రాష్ట్ర అధ్యక్షులు, ముత్యం వెంకన్న గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జీ బ్రహ్మేంద్రరావు, పి యాదగిరి, డాక్టర్ చంద్రుడు, విద్యుత్ ఓసి సంఘం అధ్యకులు ఆర్. సుధాకర్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి సి. బాను ప్రకాష్, మారం శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, వేణు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతం..
## అభినందనలు తెలిపిన చైర్మన్


భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతమైంది. జీఎస్ఎల్వీ- ఎఫ్ 14 వాహక నౌక ద్వారా ఇస్రో ఇన్‌శాట్ డీఎస్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. శ్రీహరికోటలోని షార్ రెండో నెంబర్ లాంచ్‌ప్యాడ్ నుంచి సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్14 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం కోసం శుక్రవారం మధ్యాహ్నం 2.05 గంటలకు ప్రారంభమైంది. కౌంట్‌డౌన్ 27.30 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగింది. ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహం ద్వారా వాతావరణ పరిశీలనలను మెరుగుపరిచేందుకు.. భూమి, సముద్ర ఉపరితల వాతావరణం అధ్యయనం చేయనుండగా.. పరిశోధనల కోసం ఇస్రోకు మెరుగైన సమాచారం అందించనున్నది.



శాటిలైట్ పదేళ్ల పాటు ఇస్రోకి సేవలు అందించనున్నది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ మాట్లాడుతూ ప్రయోగం విజయవంతమైనట్లు ప్రకటించారు. శాస్త్రవేత్తల బృందానికి అభినందనలు తెలిపారు. అనుకున్న విధంగానే ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహాన్ని జీఎల్ఎల్వీ-ఎఫ్14 విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టిందని వెల్లడించారు. ఇన్‌శాట్ ప్రయోగం విజయవంతమైందని చెప్పేందుకు సంతోషిస్తున్నానన్నారు. నిర్దేశించి విధంగానే రాకెట్ కక్ష్యలో ప్రవేశించిందని.. ప్రక్రియ అంతా సాఫీగా సాగిందన్న ఆయన.. మిషన్‌లో పాలుపంచుకున్న శాస్త్రవేత్తలు, సిబ్బంది అందరికీ అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఇన్‌శాట్ 3డీఎస్‌తో ఖచ్చితమైన సమాచారం అందుతుందన్నారు. భూ, సముద్ర వాతావరణంపై ఖచితత్వంతో సమాచారం సాధ్యమవుతుందన్నారు. ప్రయోగం విజయవంతంగా నిర్వహించిన ఇస్రో బృందానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అభినందనలు తెలిపారు. అంతరిక్షరంగంలో అనేక విషయాలు సాధించామన్నారు. మోదీ ప్రోత్సాహంతో ఇస్రో వరుస విజయాలు సాధిస్తుందని పేర్కొన్నారు.

# కోఠిలో భారీ అగ్నిప్రమాదం

నగరంలోని కోఠి మార్కెట్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. కోఠి గుజరాతీ గల్లీలోని జెఎండి ఎలక్ట్రానిక్స్ కి చెందిన సిసి కెమెరా గోదాంలో శనివారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. అభిషేక్ అగర్వాల్ అనే వ్యక్తి జెడి ఎలక్ట్రానిక్స్ పేరుతో అదే గల్లీ సిసి కెమెరాల దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈ కెమెరాలకు సంబందించిన స్టోరేజ్ గోదాంను దుకాణానికి సమీపంలో ఉన్న రెసిడెన్షియల్ బిల్డింగ్ లోని మొదటి అంతస్తులోఈ ప్రమాదం జరిగింది. సమయానికి గోదాం లో ఎవరు లేకపోవడం తో ప్రమాదం తప్పింది. రాత్రి ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో గోదాం షేటర్ నుండి బయటకు పొగలు రావడంతో%గా% అదే భవనంలో నివాసం ఉంటున్న స్థానికులు గమనించి వెంటనే సుల్తాన్ బజార్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి గోదాం వద్దకు చేరుకొని షటర్లను పగలగొట్టి, రెండు ఫైరింజన్ ల సహాయంతో మంటలను అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 20 నుంచి 25 లక్షల రూపాయలు విలువ చేసే సిసి కెమెరాలు అగ్నికి ఆహుతయ్యాయని ప్రాథమికంగా భావిస్తున్నారు.




# 2029 నాటికి బిజెపి ముక్త్ భారత్: సిఎం కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం విశ్వాస పరీక్షలో నెగ్గారు. బిజెపికి అతిపెద్ద సవాలుగా ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) మారిందని, అందుకే అన్ని వైపుల నుంచి తమ పార్టీపైన, ప్రభుత్వంపైన బిజెపి దాడులు చేస్తోందని ఈ సందర్భంగా కేజ్రీవాల్ ఆరోపించారు. ఆప్ ప్రభుత్వాన్ని అంతం చేస్తామని చెబుతూ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలను ఓట్లు అడగాలని ఆయన ప్రధాని నరేంద్ర మోడీని సవాలు చేశారు. 2029 నాటికి బిజెపి ముక్త్ భారత్‌ను ఆప్ సాధిస్తుందని ఆయన ప్రకటించారు. విశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో కేజ్రీవాల్ ప్రసంగిస్తూ శాసన సభను ప్రధాని నరేంద్ర మోడీ రద్దు చేయించినా తాను ఢిల్లీ ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటానని ఆయన ప్రకటించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి గెలిచినప్పటికీ 2029 ఎన్నికల్లో కాషాయ పార్టీ నుంచి దేశాన్ని విముక్తం చేస్తామని ఆయన తెలిపారు. తన భవిష్యత్తు గురించి బిజెపి భయపడుతుందంటే దానికి కారణం ఆప్ మాత్రమేనని ఆయన అన్నారు. ఈ కారణంగానే ఆప్‌ను చీల్చడానికి బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు. 12 ఏళ్ల క్రితమే ఆప్ ఆవిర్భవించిందని ఆయన తెలిపారు. దేశంలో 1350 పార్టీలు ఉన్నాయని, 2012 నవరంబర్ 26న ఆప్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకుందని, ఇంత తక్కువ కాలంలోనే బిజెపి, కాంగ్రెస్ తర్వాత దేశంలో మూడవ అతిపెద్ద పార్టీగా ఆప్ అవతరించిందని ఆయన చెప్పారు. తన ప్రభుత్వానికి అసెంబ్లీలో మెజారిటీ ఉన్నప్పటికీ తన పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టడం ద్వారా ప్రభుత్వాన్ని పడగొట్టాలని బిజెపి ప్రయత్నిస్తున్న కారణంగానే తాను విశ్వాస తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టానని ఆప్ కన్వీనర్ కూడా అయిన కేజ్రీవాల్ తెలిపారు. ఓటింగ్ సందర్భంగా ఆప్‌కు చెందిన 62 మంది ఎమ్మెల్యేలలో 54 మంది సభలో హాజరుకావడంతో మూజువాణి ఓటుతో విశ్వాసన తీర్మానం ఆమోదం పొందింది. తమ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలను లోబరుచుకోవడానికి బిజెపి ప్రయత్నించిందని కేజ్రీవాల్ ఆరోపించారు. తమను బిజెపి నాయకులు సంప్రదించిన విషయాన్ని ఈ ఏడుగురు ఎమ్మెల్యేలు సభలో చెప్పారని ఆయన గుర్తు చేశారు. అందుకు ఆధారాలు చూపాలని బిజెపి సభ్యులు అడుగుతున్నారని, ఎవరూ టేప్‌రికార్డర్‌ను వెంటపెట్టుకుని ఎల్లప్పుడూ తిరగరని ఆయన వ్యాఖ్యానించారు. అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయితే ఆప్ ప్రభుత్వం కూలిపోతుందని బిజెపి నాయకులు భావిస్తున్నారని, కేజ్రీవాల్‌ను అరెస్టు చేయగలరేమోకాని ఆయన ఆలోచనలను ఎలా అరెస్టు చేయగలరని ఆయన ప్రశ్నించారు. తమ పార్టీ ఎమ్మెల్యే ఎవరూ పార్టీ ఫిరాయించలేదని ఆయన స్పష్టం చేశారు. ఇద్దరు ఎమ్మెల్యేలు జైలులో ఉన్నారని, కొందరికి ఆరోగ్యం సరిగాలేదని, మరికొందరు నగరంలో లేరని ఆయన వివరించారు. తమ పార్టీపైన, తమ మంత్రులపైన బిజెపి దాడి చేసిన తీరును ప్రజలంతా గమనిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రజలను వెర్రివాళ్లుగా బిజెపి భావిస్తోందని, కాని ప్రజలు చాలా తెలివైన వారని ఆయన అన్నారు. కేజ్రీవాల్‌ను అణచివేయాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారా అన్న చర్చ ప్రజలలో జరుగుతోందని, తమ మంత్రివర్గంలోని నంబర్ 2, నంబర్ 3, నంబర్ 4ను బిజెపి అరెస్టు చేయించడమే ఇందుకు కారణమని ఆయన అన్నారు. ఇప్పుడు నంబర్ 1ని అరెస్టు చేస్తారన్న చర్చ జరుగుతోందని ఆయన తెలిపారు. యావద్దేశంలో బిజెపికి ప్రధాన ప్రత్యర్థి ఆప్ కావడమే ఇందుకు కారణమని కేజ్రీవాల్ చెప్పారు. రామ భక్తులమని చెప్పుకునే బిజెపి నాయకులు తమ ప్రభుత్వ ఆసుపత్రులలో పేద ప్రజలకు మందులను నిలిపివేశారని ఆయన ఆరోపించారు. గతంలో తనపైన చాలాసేర్లు దాడులు జరిగాయని, తనను చెంపదెబ్బ కొట్టడం, తనపై ఇంకు చల్లడం వంటివి చేశారని, ఇప్పుడు తనను అరెస్టు చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం గత మూడేళ్లలో మూడుసార్లు విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. 2022 ఆగస్టులో, 2023 మార్చిలో కేజ్రీవాల్ విశ్వాస తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టి నెగ్గారు. 70 మంది సభ్యులగల ఢిల్లీ అసెంబ్లీలో ఆప్‌కు 62 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ప్రతిపక్ష బిజెపికి 8 మంది సభ్యులున్నారు.

# మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు




తెలంగాణ కుంభమేళా మేడారం: సారలమ్మ జాతరకు ఆదివారం నుండి వరంగల్ లో ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని ఆర్టీసీ హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. వరంగల్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న న్యూ బస్ షెల్టర్ నుండి ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్ళు, త్రాగునీటి వసతి, మరుగు దొడ్ల సౌకర్యం కల్పించినట్లు డీఎం వివరించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా నాలుగు క్యూలైన్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. క్యూలైన్లకు సైతం నీడ ఉండేలా చలువ పందిళ్ళు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

**ప్రయాణికులకు అందుబాటులో 430 బస్సులు..**

వరంగల్ లోని బస్ షెల్టర్ నుండి 430 బస్సులను భక్తులకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈనెల 18నుండి 25 వరకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా బస్సులను నడపడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన మహిళలకు తమ ఒరిజినల్ ఆధార్, ఆయా గుర్తింపు కార్డులతో ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. మగవారికి టికెట్ ధర రూ. 250/- 11 సంవత్సరాల లోపు బాలురకు రూ.140/- గా నిర్ణయించినట్లు తెలిపారు. వరంగల్ లోని మేడారం తాత్కాలిక బస్ పాయింట్ నుంచి సుమారు రెండు లక్షల మంది భక్తులను మేడారంకు తరలించడానికి ఏర్పాటు చేసినట్లు డిఎం వివరించారు.

**నగరంలో ఉచిత బస్సులు..**

తిరుగు ప్రయాణంలో భక్తులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చడానికి హనుమకొండ, వరంగల్, కాజీపేట ప్రాంతాలకు ఉచిత బస్సులను నడపనున్నట్లు డీఎం తెలిపారు. ములుగు రోడ్డు పాయింట్ నుండి వరంగల్ రైల్వే స్టేషన్, హనుమకొండ బస్టాండు, కాజీపేట రైల్వే స్టేషన్ ల వరకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఉచిత బస్సులను నడపడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్, విద్యుత్ శాఖ, రైల్వే శాఖ, కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర-2024 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎం భూక్య ధరంసింగ్ కోరారు.

# తెలంగాణ భవన్‌లో ఘనంగా కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు



హైదరాబాద్: తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, పార్టీ సెక్రటరీ జనరల్ కె. కేశవ రావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా కెసిఆర్ పై రూపొందించిన డాక్యూమెంటరీని పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. కెసిఆర్ జన్మదిన వేడుకలలో మాజీ మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, కార్పొరేటర్లు, మాజీ ఎంఎల్ఎలు, మాజీ ఎంఎల్‌సిలు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజవర్గ ఇన్‌ఛార్జీలు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com